


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థిక సాయం**

- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు తక్షణ సాయం అవసరం
- కేంద్ర మంత్రికి రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి వినతి

4



కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమైన సీఎం చంద్రబాబు నాయుడు

# పథకాలకు నిధులివ్వండి

## - ఢిల్లీలో కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ

- రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు సాయం కోరిన సీఎం
- జల్ జీవన్ మిషన్‌పై సీఆర్ పాటిల్‌తో భేటీ
- బనకచర్ల ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించిన వైనం

2


- అటల్ భూజల్ యోజనపైనా సుదీర్ఘ చర్చ
- మేఘ్వాల్‌తో కర్నూలు హైకోర్టు బెంచ్‌పై భేటీ
- రాష్ట్ర ఆక్వా పరిస్థితిపై పియూష్‌తో సమావేశం



కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. భేటీలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు



కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు నాయుడు.



కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్‌పాటిల్‌తో ఢిల్లీలో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు.

**జమ్ముకాశ్మీర్‌లో ఘోరం.. పర్యాటకులపై ఉగ్రదాడి**

# 27 మంది మృతి



- 20 మందికి తీవ్రగాయాలు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- సంఘటనా స్థలానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా

5



# టీడీపీ నేత దారుణ హత్య

- ఒంగోలులో వీరయ్యచౌదరిని మట్టుబెట్టిన దుండగులు
- సీఎం చంద్రబాబు

7

## వీరయ్య చౌదరి హత్య దారుణం

- నిందితులపై కఠినచర్యలు తీసుకుంటాం
- కుటుంబానికి అండగా ఉంటాం
- మంత్రి లోకేష్ స్పష్టీకరణ

3

## ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్

- ఎమ్మెల్యేల అభ్యర్థన మేరకు బుధవారం నుంచి మార్పు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెల్లడి
- వచ్చిన వినతులు, పరిష్కరించిన వివరాలతో కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలి

3



# పెట్టుబడులను అడ్డుకుంటారా?





- వైసీపీ, సాక్షి తప్పుడు కథనాలను ఖండించిన ఉర్సా సంస్థ
- ఎకరం 99 పైసలకే ఇచ్చారన్న కథనంలో వాస్తవం లేదు
- రాజకీయ లబ్ధి కోసం ఇన్వెస్టర్లపై తప్పుడు ప్రచారాలు తగదు
- కేశినేని చిన్నికి ఉర్సా సంస్థకు ఎటువంటి సంబంధం లేదు
- ప్రభుత్వ పాలసీ ప్రకారమే భూ కేటాయింపులు జరిగాయి
- జూమ్ కాల్‌లో వాస్తవాలు వెల్లడించిన ఫౌండర్ జయ్ తాళ్లూరి, సతీష్ అబ్బూరి

6

## ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ అరెస్ట్

- పేరుకు ఐపీఎస్ అధికారి..అన్నీ చట్టవిరుద్ధ పనులే
- సినినటి జెత్వానీ కేసులో అరెస్ట్ చేసిన సీఐడీ అధికారులు
- ఏడు గంటలపాటు సుదీర్ఘ విచారణ
- ఇంటిలిజెన్స్ బాస్ హోదాలో నాడు జగన్ చెప్పాడని గలీజు పనులు
- టీడీపీ నేతలకు వేధింపుల్లో వ్యూహకర్త
- సస్పెన్షన్‌లో ఉన్నా జగన్ పార్టీ సేవలోనే

5

## తప్పుడు పనులు చేశారు.. అనుభవిస్తున్నారు

- వైసీపీ హయాంలో ఇష్టానుసారం వ్యవహరించిన అధికారులపై చట్టప్రకారమే చర్యలు
- అరెస్ట్లపై ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలి
- హోంమంత్రి అనిత స్పష్టీకరణ

3

## అసత్య ప్రచారాలకు కేరాఫ్ జగన్‌రెడ్డి

- న్యాయవ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఆధారాలతోనే మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ అరెస్ట్
- లిక్కర్ మాఫియాలో వైసీపీ డొంక కదిలింది
- ఆ పార్టీ డైవర్షన్ రాజకీయాలు తిప్పికొట్టాలి
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్



7

# పథకాలకు నిధులివ్వండి

- ఢిల్లీలో కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు సాయం కోరిన సీఎం
- జల్ జీవన్ మిషన్‌పై సీఆర్ పాటిల్‌తో భేటీ
- బనకచర్ల ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించిన వైనం
- అటల్ భూజల్ యోజనపైనా సుదీర్ఘ చర్చ
- మేఘువాల్‌తో కర్నూలు హైకోర్టు బెంచ్‌పై భేటీ
- రాష్ట్ర ఆక్వా పరిస్థితిపై పియూష్‌తో సమావేశం
- రాష్ట్రాభివృద్ధికి సహకరించాలంటూ షాతో భేటీ



ఢిల్లీ (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, పథకాలపై కేంద్ర మంత్రులతో చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు... నలుగురు కేంద్ర మంత్రులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై చర్చించారు. కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్‌ను రాష్ట్రంలో విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న ముఖ్యమంత్రి.... ఈ పథకానికి నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో చర్చించారు. అదేవిధంగా రాష్ట్రాన్ని కరవురహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం– బనకచర్ల లింక్ ప్రాజెక్టుపైనా కేంద్ర జలశక్తి మంత్రికి వివరించి... ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే కలిగే ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. అదేవిధంగా కేంద్ర అటల్ భూజల్ యోజన్ కార్యక్రమంపై భేటీలో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన సీఎం... ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ అంశంపై ఆయనతో చర్చించారు. బెంచ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ అమలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు... అమెరికా సుంకాల కారణంగా రాష్ట్రంలో ఆక్వారంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భారతదేశ సీ ఫుడ్స్‌పై విధించిన 26 శాతం సుంకాలు ఏపీలోని ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని సీఎం వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. దీని కోసం తీసుకోవాల్సిన స్వల్పకాలిక, మధ్యస్థ, దీర్ఘకాలిక చర్యల గురించి పలు ప్రతిపాదనలు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ భేటీలలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు పాల్గొన్నారు.














చైతన్యరథం

## వీరయ్య చౌదరి హత్య దారుణం

- నిందితులపై కఠినచర్యలు తీసుకుంటాం
- కుటుంబానికి అండగా ఉంటాం
- మంత్రి లోకేష్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత, పార్టీ అధికార ప్రతినిధి వీరయ్య చౌదరి హత్యపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వార్త తనను షాక్‌కు గురిచేసిందన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం దారుణం. యువగళం పాదయాత్రలో నాతోపాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేసారు. హంతకులపై కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించాం. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## తప్పుడు పనులు చేశారు.. అనుభవిస్తున్నారు

- వైసీపీ హయాంలో ఇష్టానుసారం వ్యవహరించిన అధికారులపై చట్టప్రకారమే చర్యలు
- టీడీపీ ప్రభుత్వంలో అధికారులెవరూ ఇబ్బందిపడలేదు
- అధికారుల అరెస్ట్‌పై వైసీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి
- హెూంమంత్రి అనిత స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): తప్పు చేసిన వారికి శిక్షపడాలనే వైఖరితోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని హెూంమంత్రి వంగలపూడి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం, పారదర్శకంగానే చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో మీడియాతో హెూంమంత్రి అనిత మాట్లాడారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఇబ్బంది పడలేదన్నారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారే కానీ తమ వల్ల అధికారుల అరెస్టు జరగలేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వాలు తప్పుచేయలేదనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి మెప్పు కోసం ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారంతా న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందేనని ఏపీ హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. టీడీపీ నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్, కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి ఐఏఎస్ అధికారులు జైలుకు కూడా వెళ్లారని అనిత అన్నారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే, ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే డోర్ డెలివరీ హత్య కేసు పునర్ విచారణ జరుగుతోందని అనిత తెలిపారు.

## ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్

- ఎమ్మెల్యేల అభ్యర్థన మేరకు బుధవారం నుంచి మార్పు
- వచ్చిన వినతులు, పరిష్కరించిన వివరాలతో కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలి
- కార్యకర్తల సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్‌ను ఎమ్మెల్యేల అభ్యర్థన మేరకు శుక్రవారానికి మార్చారు. నియోజవర్గాల్లో స్వీకరించిన వినతులను.. అలాగే పరిష్కరించిన వాటి వివరాలపై తదుపరి వారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ సమావేశాల లక్ష్యం కార్యకర్తల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతం, వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించడంగా ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో బూత్‌స్థాయి నుంచి సంస్థాగత పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ సమావేశానికి తప్పనిసరిగా ఆహ్వానించాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశానికి హాజరైన, హాజరు కాని వారి వివరాలను, అలాగే సమావేశం ముఖ్యమైన మినిట్స్‌ను కేంద్ర కార్యాలయానికి పంపించాలని. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యేలను, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- వ్యాపారులతో మాట్లాడి పొగాకు కొనుగోళ్లు పెంచుతాం
- రైతుల శ్రేయస్సుకు పొగాకు బోర్డు సహకరించాలి
- మంత్రి డోలా స్పష్టీకరణ
- ఒంగోలులో వేలం కేంద్రం సందర్శన



ఒంగోలు (చైతన్యరథం): పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి భరోసా ఇచ్చారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని పొగాకు వేలం కేంద్రాన్ని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో కలిసి మంత్రి డోలా సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్ల గురించి బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులు, ధరల గురించి రైతులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి డోలా మాట్లాడుతూ, ఎక్కువగా నో బిడ్లు వస్తున్నాయని దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్నాటకలో పొగాకు కొనుగోళ్లు ముగిశాయని ఈ నేపథ్యంలో ఇక్కడ కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. లో గ్రేడ్ బేళ్లు ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయని, ఈ విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నో బిడ్లు, ధరల గురించి కొనుగోలుదారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో కూడా ధరలు లేని పరిస్థితుల్లో తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. ఇప్పుడు కూడా రైతుల నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. పొగాకు రైతుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. వైసీపీ హయాంలో దళారులు బాగుపడి రైతులు నష్టపోయారని అన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల శ్రేయస్సుకు పొగాకు బోర్డు సహకరించాలని మంత్రి అన్నారు.

## చివరి ఆయకట్టు వరకూ సాగునీరు


- శ్రీకాకుళం జిల్లా రైతులకు మంత్రి నిమ్మల భరోసా
- మంత్రి అచ్చెన్నాయుడితో కలిసి మదనగోపాల సాగరం ప్రాజెక్ట్ సందర్శన
- పర్యాటకంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ




శ్రీకాకుళం (చైతన్యరథం): రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి శ్రీకాకుళం జిల్లా రైతులకు భరోసా ఇస్తూ చివరి ఆయకట్టు వరకూ నీరు అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని, అధికారులంతా క్షేత్ర స్థాయిలో ప్రాజెక్టుల నిర్వహణ సంబంధిత పనులపై దృష్టి సారించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మంగళవారం జిల్లాకు తొలిసారి వచ్చిన సందర్భంగా ఇక్కడి ఆయకట్టు, ప్రాజెక్టుల తీరు తెన్నులపై క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గం అన్నదాతకు ఆయువుగా నిలిచే మదన గోపాల సాగరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడి ఖరీఫ్‌లో ఆయుకట్టుకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రాజెక్టుల నిర్వహణ, పునరుద్ధరణపై కూటమి సర్కారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు చొరవ మేరకు.. మదనగోపాల సాగరం పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.

# విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థిక సాయం

- పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి ఏపీలో భారీగా ప్రోత్సాహం
- గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు తక్షణ సాయం అవసరం
- ఆర్ఈఎంజెడ్ ఏర్పాటుకు సహకరించండి
- కేంద్ర మంత్రికి రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి వినతి



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని కేంద్రాన్ని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కోరారు. విజయవాడలో మంగళవారం జరిగిన విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్‌కు ఈమేరకు మంత్రి గొట్టిపాటి వినతి పత్రం అందజేశారు. ఏపీ పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్‌ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని కేంద్రాన్ని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్‌ను జాతీయ గ్రిడ్‌కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ (ఆర్ఈఎంజెడ్) ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. ఆర్ఈఎంజెడ్ ద్వారా గ్రీన్ ఎనర్జీ వనరుల అంచనా, షెడ్యూలింగ్, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్‌పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్‌పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జీఎన్ఏ) ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్‌కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే ఈ మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

### విద్యుత్ రంగం సుస్థిరాభివృద్ధిపై కీలక చర్చ

డిస్కంల బలోపేతం, విద్యుత్ రంగం సుస్థిరాభివృద్ధి దిశగా చేపట్టాల్సిన చర్యలపై వివిధ రాష్ట్రాల విద్యుత్‌శాఖ మంత్రుల సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ మంత్రుల 4వ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు.

కేంద్ర విద్యుత్‌శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమన్నారు. దీని కోసం రెగ్యులేటరీ సంస్కరణలు, రుణ పునఃరూపకల్పన, పునరుత్పాదక విద్యుత్ ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్‌ల సమీక్షతోపాటు ఏపీటీఈఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు.

రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 2025-26 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

మహారాష్ట్ర మంత్రి మేఘన సకోరే బోర్డికర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు తమ రాష్ట్రం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థిరమైన పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఉత్తరప్రదేశ్ విద్యుత్‌శాఖ మంత్రి అరవింద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్‌కు తగిన విద్యుత్ పంపిణీ వ్యవస్థను నిర్మించాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమని ఇందుకు తక్కువ వడ్డీరేట్లతో ఋణం అవసరమని పేర్కొన్నారు. అధిక ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని, బొగ్గు కేటాయింపులను ఆచరణాత్మక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం కోసం వ్యయాధారిత టారిఫ్ విధానం అనివార్యమని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక భారం తగ్గించేందుకు డిస్కంలు చేసిన అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో కేంద్ర, వివిధ రాష్ట్రాల ఇంధన శాఖ ఉన్నతాధికారులు, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ ఏకేవీ భాస్కర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతర ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కసిరెడ్డి విచారణ

## - కోర్టుకు హాజరు పరిచిన పోలీసులు

విజయవాడ (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖరరెడ్డి) విచారణ ముగిసింది. సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు సాగిన విచారణలో ఈ కుంభకోణానికి సంబంధించి సుదీర్ఘంగా ప్రశ్నించారు. కేసుకు సంబంధించి సిట్ గతంలో సేకరించిన ఆధారాలను చూపించి రాజ్‌కసిరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధంలేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు.

గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ విచారణకు డుమ్మా కొట్టారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈక్రమంలో సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. మంగళవారం తెల్లవారు జాము వరకు కసిరెడ్డిని సిట్‌అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతోపాటు మద్యంలావాదేవీలపై, డిస్టిలరీలకు అనుమతులు ఏ విధంగాఇచ్చారు అనేదానిపైప్రశ్నించినట్లు తెలుస్తోంది.



ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదేపదే అనేకఅంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది. ఇక సోమవారం సాయంత్రం 6 గంటల ముందే ఆయనను అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆరు గంటల లోపు కోర్టులో హాజరుపర్చాల్సి ఉంది. దీంతో విచారణను ముగించి కసిరెడ్డిని నేరుగా విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం విజయవాడ కోర్టులో హాజరుపరిచారు.

### సహకరిస్తా: విజయసాయి

ఏపీ మద్యం కుంభకోణంలో తన పాత్ర విజిల్ బ్లోయర్ లాంటిదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తప్పించుకునేందుకే దొరికిన దొంగలు.. దొరకని దొంగలు నా పేరుని లాగుతున్నారు. ఏ రూపాయీ నేను ముట్టలేదు. లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారు. వారి మిగతా దుస్తులు విప్పేందుకు పూర్తిగా సహకరిస్తానని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో పాత్రధారి, సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డేనని ఇటీవల విజయసాయిరెడ్డి వెల్లడించిన సంగతి తెలిసిందే. మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డే. దీనికి సంబంధించి చెప్పాల్సి వస్తే మరిన్ని వివరాలు భవిష్యత్తులో వెల్లడిస్తానని అప్పట్లో ఆయన చెప్పారు. ఈ కేసులో సోమవారం కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి 'ఎక్స్' లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

చైతన్యరథం

## జమ్ముకాశ్మీర్లో ఘోరం..

# పర్యాటకులపై ఉగ్రదాడి

## 27 మంది మృతి

- 20 మందికి తీవ్రగాయాలు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- సంఘటనా స్థలానికి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా





శ్రీనగర్: జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చినవారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27మంది పర్యాటకులు ప్రాణాలుకోల్పోగా.. మరో 20మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకాశ్మీర్లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యాటకులను మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో అటవీప్రాంతం నుంచి వచ్చిన ఉగ్ర వాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణారహితంగా కాల్పులకుతెగబడ్డారు.దీంతో కొంత మంది అక్కడికక్కడే కుప్పకూలగా..అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపుమడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమవారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి.ఈ ప్రాంతానికి కేవలం కాలినడకనలేదా గుర్రాలపై మాత్రమేచేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడంకష్టమైంది.

బైసరన్లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రులకు తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. తరువాత 27కి చేరింది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యాటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది.

### అమర్నాథ్ యాత్ర వేళ..

38రోజులపాటు కొనసాగే అమర్నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా, లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్‌జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48కి.మీ మేర ఉండగా..14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది.ఈనేపథ్యంలో పర్యాటకులపై ఉగ్రవాదులుదాడికి తెగబడటంఆందోళన కలిగిస్తోంది.

### క్రూరం.. అమానవీయం: రాష్ట్రపతి

న్యూఢిల్లీ:ఉగ్రదాడిలో 27మంతి మృతి చెందటంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవటం భయానకం. క్షమిం చరాని నేరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలుపుతున్నా. గామపడిన వారు త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్నా..అని ఎక్స్‌లో రాష్ట్రపతి పోస్ట్ చేశారు.

### వారిని వదిలిపెట్టం: ప్రధాని మోదీ

టూరిస్టులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకేలేదని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్ట శక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో తెలిపారు. దీనికి ముందు, సౌదీ పర్యటనలో ఉన్న మోదీ.. పహల్గాం ఘటనపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. దాడి ఘటన గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి భద్రతా పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

### తీవ్రపరిణామాలు: అమిత్ షా

పర్యాటకులపై ఉగ్రదాడి ఘటనను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఖండించారు.ఈ ఘతుకానికి పాల్పడిన వారు తీవ్ర పరిణామాలను చవిచూస్తారన్నారు. ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు శ్రీనగర్ వెళ్తున్నట్టు చెప్పారు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధానమంత్రి మోదీకి వివరించారు. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం జరిపాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నానని అమిత్‌షా ఎక్స్‌లో తెలిపారు.

### పిరికపందల చర్య: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

హహల్గాంలో ఉగ్రదాడి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురించేసిందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అమాయక పౌరులపై దాడి పిరికి పందల చర్య అని అన్నారు. బాధిత కుటుంబాలను తలుచుకుంటే ఆవేదన కలుగుతోందన్నారు. వారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

# ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ అరెస్ట్

- పేరుకు ఐపీఎస్ అధికారి.. అన్నీ చట్టవిరుద్ధ పనులే
- సినీనటి జెత్వానీ కేసులో అరెస్ట్ చేసిన సీఐడీ అధికారులు
- ఏడు గంటలపాటు సుదీర్ఘ విచారణ
- ఇంటిలిజెన్స్ బాస్ హెూదాలో నాడు జగన్ చెప్పాడని గలీజు పనులు
- టీడీపీ నేతలకు వేధింపుల్లో వ్యూహకర్త
- సస్పెన్షన్‌లో ఉన్నా జగన్ పార్టీ సేవలోనే



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ హయాంలో జగన్‌ని నమ్ముకుని చట్టవ్యతిరేక పనులు చేసిన మరో ఐపీఎస్ అధికారి అరెస్టయ్యారు. ఐపీఎస్ అధికారిని అని మరిచి వైపీఎస్ అధికారిగా మారి చట్టాలను లెక్క చేయకుండా పనిచేసి, వైఎస్సార్ ఆంజనేయులుగా ముద్ర వేసుకున్న ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. నాడు జగన్‌రెడ్డి ఆదేశాలతో ముంబయి నటికాదంబరి జెత్వానీని వేధించిన కేసులో ఆయనను హైదరాబాద్‌లో ఏపీ సీఐడీ అధికారులు మంగళవారం ఉదయం అరెస్ట్‌చేసి విజయవాడ తరలించారు. ఆయనను విజయవాడలోని సీఐడీ రీజినల్ కార్యాలయానికి ఆంజనేయులును తరలించి 7 గంటలపాటు సీఐడీ అధికారులు విచారించారు. బుధవారం ఉదయం వరకు ఆయన సీఐడీ కార్యాలయంలోనే ఉంచి, అనంతరం కోర్టులో హాజరుపరుస్తారు.

తమ పదవులని, తమ హెూదాని, తమ బలాన్ని, తమఅధికారులని,తమ సలహాదారుడిని,తమ ప్రభుత్వ యంత్రాంగాన్ని,ఒక మహిళ మీద ప్రయోగించి,లొంగదీసుకోవాలని చూసింది నాటి జగన్‌రెడ్డి మాఫియా ప్రభుత్వం. నేడు ఆ మహిళకి న్యాయం చేసేలా ఇప్పటికే వైసీపీనేత కుక్కల విద్యాసాగర్‌ని అరెస్ట్‌చేసి,ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్లని సస్పెండ్‌చేసి,ఈరోజు సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుని అరెస్ట్ చేసింది కూటమి ప్రభుత్వం.

వైసీపీ హయాంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన ఆంజనేయులు... అప్పటి సీఎం జగన్‌కు ఆయన అత్యంత విధేయుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆంజనేయులు సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ జగన్ కోసం .. వైసీపీ కోసం పని చేస్తున్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సస్పెన్షన్ కాలంలో హెడ్ క్వార్టర్ (విజయవాడ) దాటి వెళ్లకూడదనే నిబంధన ఉన్నప్పటికీ ఆయన హైదరాబాద్‌లో ఉంటూ వైసీపీ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాల్లో నిందితులకు..అరెస్ట్ నుంచి ఎలా తప్పించుకోవాలి, ఇక వేళ అరెస్టయినా విచారణలో దొరక్కుండా ఉండేందుకు ఏ విధంగా మాట్లాడాలి అనే విషయాలపై శిక్షణ ఇస్తూ వ్యూహాలు రచిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పీఎస్ఆర్‌కు పేరుంది. ఈ కారణంగానే జగన్ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఫోకల్ పోస్టుల్లోకి వచ్చిన పీఎస్ఆర్.. అనతి కాలంలోనే ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఛాన్స్ కొట్టేశారన్న ఆరోపణలు లేకపోలేదు.అప్పటి నుంచి ఆయన పని.. అసాంఘిక కార్యక్రమాలకు వ్యూహాలు వేయటం అన్నట్లుగా మారిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ చేసి.. ప్రతిపక్ష నేతలను వేధించడంలో కీలక పాత్ర పోషించారు. సీనియర్ ఐపీఎస్‌గా ఉన్న ఆయన వైసీపీ హయాంలో రవాణాశాఖ కార్యదర్శిగా టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుపై వేధింపులకు పాల్పడి, ఆయన ఆత్మహత్య చేసుకునేలా చేశారు.

ఇంటెలిజెన్స్ చీఫ్ హెూదాలో పీఎస్ఆర్.. జగన్‌తో పాటు వైసీపీ ప్రభుత్వ పెద్దలు చెప్పిన చాలా పనులను చక్కబెట్టారని ఆరోపణలున్నాయి.అందులో భాగంగానే వైసీపీ ముఖ్యనేత చెప్పగానే నిబంధనలను పక్కన పెట్టేసి ముంబయి నుంచి జెత్వానీని విజయవాడ తీసుకువచ్చేందుకు పీఎస్ఆర్ ఆంజనేయులు రంగంలోకి దిగారు. ఆమెపై ఏ కేసుపెట్టాలి.. ఎలా అరెస్ట్ చేయాలనే విషయాలను అన్నీ తానై చూసుకున్నారు. ప్రణాళిక సిద్ధం కాగానే వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌ను పిలిపించి జెత్వానికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయించారు. తన ఆస్తిపై ఆమె తప్పుడు ఒప్పంద పత్రాల్ని సృష్టించి ఇతరులకు విక్రయించినట్లు ఇబ్రహీంపట్నంలో విద్యాసాగర్ ఫిర్యాదుచేశాడు. ఆ తప్పుడు ఫిర్యాదు ఆధారంగా జెత్వానీ, ఆమె తల్లిదండ్రులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయి వెళ్లి జెత్వానీ, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించడం.. రిమాండ్‌కు పంపడం, తదితర వ్యవహారాలను కాంతి రాణా, విశాల్ గున్నీ పర్యవేక్షించారు. ఆమెను విజయవాడ తీసుకొచ్చి.. వీటీపీఎస్‌కు సంబంధించిన గెస్ట్ హౌస్‌లో ఉంచి వేధింపులకు గురిచేశారు.నటి కుటుంబసభ్యులపై కూడా కేసులు పెట్టి వేధించారు. అంతే కాకుండా రోజుల తరబడి తమ కస్టడీలో ఉంచుకుని జెత్వానీపై వేధింపులకు పాల్పడ్డారని,తాము చెప్పినట్లుగా నడుచుకోవాలనీ, స్టేట్ మెంట్ ఇవ్వాలని ఆమెపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారని కూడా ముగ్గురు ఐపీఎస్‌లపై ఆరోపణలున్నాయి.

2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం మారగానే చంద్రబాబును కలిసేందుకు పీఎస్ఆర్ విశ్వ ప్రయత్నం చేశారు. కానీ ఆయనను కలిసేందుకు సీఎం చంద్రబాబు ఇష్టపడలేదు. ఆ తదనంతర పరిణామాల్లో విజయవాడ వచ్చిన ముంబయి నటి జెత్వానీ.. తనకు జరిగిన అన్యాయాన్ని వెల్లడించారు. ఓ పారిశ్రామికవేత్తపై ఉన్న కేసును విత్‌డ్రా చేయించేందుకు తనను ఇలా ఇబ్బందులకు గురిచేశారని నటి ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని అధ్యయనం చేసిన కూటమి ప్రభుత్వం.. సీఐడీకి ఈ కేసును అప్పగించింది. కేసు నమోదు చేసిన సీఐడీ.. ఈ కేసులో భాగ్యస్వాములైన ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, విశాల్ గున్నీ, క్రాంతి రాణా టాటాను సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే విశాల్ గున్నీ, క్రాంతి రాణా టాటా కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకోగా.. పీఎస్ఆర్ మాత్రం కనీసం బెయిల్ కోసం దరఖాస్తు కూడా చేసుకోలేదు.

అలాగే మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్‌కేసుకు సంబంధించి కూడా పీఎస్ఆర్‌పై అభియోగాలు ఉన్నాయి. ఈ కేసులోనూ పీఎస్ఆర్ నిందితుడిగా ఉన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులుపై గతంలోనే మరో కేసు కూడా నమోదయింది.ఏపీ ప్రభుత్వ ఉద్యోగులసంఘం అధ్యక్షుడుగా ఉన్న కేఆర్ సూర్యనారాయణను తుపాకీతో బెదిరించారంటూ వచ్చిన ఫిర్యాదుపై గుంటూరు సీఐడీ పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ క్రమంలో ఈ రెండు కేసులకు సంబంధించి ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాఉంటే ఏపీకి సంబంధించిన కేసుల్లో హైదరాబాద్‌లో అరెస్టు అయిన నాలుగో వ్యక్తిగా పీఎస్ఆర్ నిలిచారని చెప్పాలి. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, సినీ నటుడు పోసాని కృష్ణ మురళి, ప్రభుత్వ మాజీ సలహాదారు రాజ్ కసిరెడ్డిలు ఏపీకి చెందిన కేసుల్లో హైదరాబాద్‌లో అరెస్టు అయిన సంగతి తెలిసిందే.

చైతన్యరథం

# పెట్టుబడులను అడ్డుకుంటారా?



- వైసీపీ, సాక్షి తప్పుడు కథనాలను ఖండించిన ఉర్సా సంస్థ
- ఎకరం 99 పైసలకే ఇచ్చారన్న కథనంలో వాస్తవం లేదు
- రాజకీయ లబ్ధి కోసం ఇన్వెస్టర్లపై తప్పుడు ప్రచారాలు తగదు
- కేశినేని చిన్నికి ఉర్సా సంస్థకు ఎటువంటి సంబంధం లేదు
- ప్రభుత్వ పాలసీ ప్రకారమే భూ కేటాయింపులు జరిగాయి
- జూమ్ కాల్‌లో వాస్తవాలు వెల్లడించిన ఫౌండర్ జయ్ తాళ్లూరి, సతీష్ అబ్బూరి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటూ.. తమ సంస్థపై వైసీపీ చేస్తోన్న విష ప్రచారాన్ని ఉర్సా సంస్థ యాజమాన్యం ఖండించింది. రాష్ట్రానికి మేలు జరుగకుండా కుట్రలు చేస్తున్నారని, యువతకు మేలు చేద్దామని వస్తోన్న ఇన్వెస్టర్లపై నిందలు వేస్తున్నారంటూ ఉర్సా ఫౌండర్ జై తాళ్లూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జూమ్ కాల్ ద్వారా మీడియాకు ఉర్సా ఫౌండర్ వాస్తవాలు వెల్లడించారు.

***దశాబ్దాల అనుభవమున్న టీమ్‌పై నిందలా?***

"ఉర్సా అనేది రాత్రికి రాత్రి పుట్టుకొచ్చిన సంస్థ కాదు. అమెరికాలో రిజిస్టర్డ్ కంపెనీ ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్. భారతదేశ నిబంధనల ప్రకారం ఇక్కడ పెట్టుబడులు పెట్టాలంటే ఇక్కడ రిజిస్టరై ఉండాలన్న నిబంధన మేరకు హైదరాబాద్ నుంచి టెంపరరీ అడ్రెస్‌తో రిజిస్ట్రేషన్ చేశాం. వందలాది ఉద్యోగులు రేయింబవళ్ళు కష్టపడి పనిచేస్తే పుట్టుకొచ్చిన సంస్థ ఉర్సా క్లస్టర్స్. ఆర్బీఐ నిబంధనల మేరకే ఎఫ్‌డీఐ పాలసీతో ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాం. నిబంధనల ఉల్లంఘన అన్నదే ఎక్కడా లేదు. కష్టపడిన సొమ్ముతో మేము కంపెనీ పెడితే.. మా బృందంపై నిందలు వేస్తున్నారు. టెక్నాలజీ బెస్ట్ ఎంటర్‌ప్రైజెస్‌ను నిర్వహించడంలో దశాబ్దాల అనుభవం మా బృందానికి ఉంది. మా వ్యాపార భాగస్వాములు సతీష్ అబ్బూరి, ఎరిక్ వార్నర్, కౌశిక్ పెందుర్తిలకు దశాబ్దాలుగా వివిధ రంగాల్లో, వివిధ స్థాయిల్లో పనిచేసిన అనుభవం ఉంది. అమెరికాలో ఉన్నతస్థాయిలో టర్నోవర్ ఉన్న కంపెనీ మాది. ఏవరికైనా ఏమైనా అనుమానాలుంటే మా దగ్గరకు వచ్చి ఎన్డీఏపై సంతకం చేస్తే.. మా సంస్థ వెనక ఎవరున్నారు? ఎవరు సహకరిస్తున్నారు? ఏమి చేస్తామో పూర్వపరాలతో వివరిస్తాం. ఇవేమీ తెలుసుకోకుండా అభూత కల్పనలు, అబద్ధాలతో కథనాలు అల్లి.. ఎవరి దగ్గరో మెప్పు పొందేందుకు.. రాజకీయ లబ్ధికోసం బురద చల్లుతున్నారు. అబద్ధాల నిందలతో పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి రాకుండా చేసి.. అభివృద్ధిని దెబ్బతీయాలని కొందరు ప్రయత్నిస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ.99 పైసలకే ఎకరం భూమి ఇచ్చారన్న ప్రచారంలో వాస్తవం లేదు

"మేము రావడం మీకేమైనా ఇష్టం లేకపోతే.. లేదా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మేము కార్యకలాపాలు మొదలుపెట్టకపోతే అప్పుడు మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి ఉంటుంది. రూ.వేల కోట్లతో భూమికొని ఎవరైనా వ్యాపారం చేయగలరా? ఆ ఫీజిబిలిటీ ఉంటుందా? మాకు రూ.99 పైసలకే ఎకరం ఇచ్చారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పాలసీ ప్రకారమే ఎకరం రూ.50 లక్షలచొప్పున 56.6 ఎకరాలు, ఎకరం రూ.కోటి చొప్పున 3.5 ఎకరాలకు చెల్లిస్తున్నాం. రూ.5,7283 కోట్ల పెట్టుబడితో 3 ఫేజుల్లో 300 మెగావాట్ల సామర్థ్యంతో 2 వేలమందికి ఉపాధి కల్పిస్తామని మేము ముందుకొచ్చాం. అందుకోసం 150 ఎకరాలు కావాలని అడిగినా మాకు తగ్గించి ఇచ్చారు. మాకు భూమి కేటాయించేటప్పుడే రెండేళ్ల డెడ్‌లైన్ విధించింది ప్రభుత్వం. మేము చేయలేని పక్షంలో మాకిచ్చిన భూమిని తిరిగి ప్రభుత్వం తీసుకొని ప్రాజెక్టును రద్దు చేసే హక్కు ప్రభుత్వానికుంది. నిజానిజాలు తెలియకుండా మా సంస్థపై విషం చిమ్ముతున్నారు. విషం చిమ్ముతున్న వారికి ఏపీకి పెట్టుబడులు రావడం, రాష్ట్రం బాగుపడడం ఇష్టం లేదు. మాపై నిందలు వేస్తే కొత్తగా వచ్చే కంపెనీలు సైతం మాకెందుకు అని తిరిగివెళ్లిపోతాయనే దురుద్దేశంతో చేస్తున్న పనే ఇదంతా" అని వ్యాఖ్యానించారు.

***కేశినేని చిన్నికి మాకూ సంబంధం లేదు: సతీష్ అబ్బూరి***

ఎంపీ కేశినేని చిన్నికి మా సంస్థకూ ఎటువంటి సంబంధం లేదు. కేశినేని నాని మాపై ఎందుకు బురద జల్లుతున్నారో వారినే అడగాలి. మా సంస్థ యొక్క టర్నోవర్ ఏమిటి? ఏఐ రంగంలో మా సంస్థ ఏస్థాయిలో ఉందో నిజానిజాలు తెలుసుకోవాలి. ఏదో బురద జల్లుతామంటే కుదరదు అని ఉర్సా భాగస్వామి సతీష్ అబ్బూరి స్పష్టం చేశారు.

# వడగాల్పులపై ముందస్తు జాగ్రత్తలు

- ఏ ఒక్కరి ప్రాణం పోకూడదు
- హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశం
- 5,145 పడకలు, 768 అంబులెన్సులు సిద్ధం
- మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం
- విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో మంగళవారం హెూంమంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్షించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాడ్పులకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై చర్చించారు. వాతావరణ మార్పులకు తగ్గట్లు అధి కార యంత్రాంగం ప్రణాళికతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాడ్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. గతేడాది నం ద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిందని తెలి పారు. ఈ ఏప్రిల్ నెలలోనే పల్నాడు జిల్లా నరసరావుపేటలో 43.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలపైనా హెూంమంత్రి అని త ఆరా తీశారు. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్న ట్లు సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ తెలిపారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళుతున్నట్లు వివరించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వివరించారు. 92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ముందస్తు వర్షాలు వస్తే తీసుకోవాల్సిన చర్యలపై జలవనరుల శాఖ అప్రమత్తంగా ఉండాలని, బుడమేరు వరదల వంటి ఇబ్బందులు రాకుండా సంసిద్ధంగా ఉండాలని హెూంమంత్రి సూచించారు. విప త్తు నిర్వహణ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని వెల్లడించారు. గత ప్రభు త్వంలో డ్రైనేజ్ వ్యవస్థ, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టకపోవడమే విప త్తులకు కారణమని పేర్కొన్నారు.

**5,145 పడకలు, 768 అంబులెన్సులు సిద్ధం**

రాబోయేరోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హెూం మంత్రి ఆరా తీశారు. వడదెబ్బ బారినపడిన వారి చికిత్స కోసం 5,145 పడకలు, 768 అంబులెన్సులు సిద్ధం చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు వైద్య శాఖ అధికారి వివరించారు. వడదెబ్బ మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సచివాలయం, వార్డు సచివాలయం, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను అప్రమ త్తం చేసినట్లు విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పులపై అప్రమత్తత దిశగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలి పారు. వడదెబ్బ మృతులకు రూ.4 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠశాల ల్లో నీటితో పాటు ఎన్జీవో, విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

**అగ్నిమాపక, విపత్తు నిర్వహణ సిబ్బందికి సాయం పెంపు**

గ్రామస్థాయిలో ఆపద మిత్రలను సంసిద్ధంగా ఉంచాలని ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ విభాగా నికి ఆదేశాలు జారీచేశారు. ప్రమాదాలు సంభవించినపుడు గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు కాపాడాలని సూచించారు. ఆపద మిత్రలకు శిక్షణ ఇచ్చి సీపీఆర్ సహా మెళకువలు నేర్ప డంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాణాలు కాపాడటం కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టే ఫైర్, ఎస్‌డీఆర్ఎఫ్ విభాగాలకు ఆర్థిక సాయం పెంపుపై చర్చిం చారు. ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి, ఏపీఎస్‌డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్, కార్మిక శాఖ అడిషనల్ సెక్రట రీ గంధం చంద్రుడు, మునిసిపల్ అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ (సీడీఎంఏ) పి.సంపత్, అగ్ని మాపక సంస్థ ఆర్ఎఫ్ఓ జిలాని, ఏపీఎస్ డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారి, ఎన్టీఆర్ కమిషనరేట్ డీసీపీ కేజీవీ సరిత, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ ఈడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు న్యాయం చేస్తాం

**పవన్‌కళ్యాణ్ దృష్టికి సమస్యలు తీసుకెళతా - సభ్యులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హామీ**



నంద్యాల (చైతన్యరథం): అటవీశాఖలో పనిచేస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ (ఎఫ్‌బీవో) సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రోడ్లు, భవనాలు పెట్టుబడు లు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఇచ్చారు. మంగళవారం బనగా నపల్లె క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజే శారు. అటవీశాఖలో 15-20 సంవత్సరాలుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్‌గా పనిచేస్తున్న తమ కు ఎటువంటి ప్రమోషన్స్ లేవని వివరించారు.. తెలంగాణలో ఇచ్చిన విధంగా ఏపీలో నూ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్‌ను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్‌గా ప్రమోషన్ కోటాను 50 శాతం నుంచి 85 శాతానికి పెంచేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. పోలీసు శాఖ మాదిరి అటవీశాఖలో సైతం 15 రోజులు అదనపు ఎర్నడ్ లీవ్స్ అమలుచేయాలని కోరా రు. తద్వారా అటవీశాఖలో పనిచేస్తున్న దాదాపు 2 వేల మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.



# కరాటే క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ అభినందన

తిరుపతి (చైతన్యరథం): ఢిల్లీ వేదికగా మే 15 నుంచి జరగనున్న 5వ జాతీయ కరాటే పోటీల్లో పాల్గొననున్న తిరుపతి చింతకాయల వీధికి చెందిన క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మంగళవారం అభినందించారు. తిరుపతి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో కరాటే మాస్టర్ డీసీఎస్ నాయుడు సమక్షంలో క్రీడాకారులు డి.విష్ణుప్రియ, డి.విద్యశ్రీ, డి.ఈర్షితశ్రీ, డి.అభినావ్‌లు రవినాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో ఉత్త మ ప్రతిభ కనబరిచి అత్యధిక పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.

# టీడీపీ నేత దారుణ హత్య





- ఒంగోలులో వీరయ్యచౌదరిని మట్టుబెట్టిన దుండగులు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

ఒంగోలు (చైతన్య రథం): ఒంగోలులో టీడీపీ నేత దారుణ హత్యకు గురయ్యారు. టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ అయిన ముప్పవరపు వీరయ్య చౌదరిని దుండుగులు దారుణంగా హత్యచేశారు. పద్మ టవర్స్‌లోని తన ఆఫీసులో వీరయ్య చౌదరి ఉన్న సమయంలో ఆయనపై దాడి జరిగింది. ముసుగులు ధరించి వచ్చిన ముగ్గురు దుండగులు కత్తులతో ఆయనపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో వీరయ్య చౌదరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గమనించి వీరయ్య చౌదరిని ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన చనిపోయినట్లు తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఘటనాస్థలిని పరిశీలించారు. వీరయ్య చౌదరి మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. మరోవైపు హత్యకు రాజకీయాలు కారణమా? పాత కక్షలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలోనూ పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి**

వీరయ్య చౌదరి హత్యను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఖండించారు. కార్యాలయంలో కిరాతకంగా నరికి చంపడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీలో ఆయన ఎంతో చురుగ్గా ఉండేవారని చంద్రబాబు అన్నారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వీరయ్య చౌదరి మృతి గురించి తెలిసి షాక్ గురైనట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో తనతో కలిసి అడుగులు వేసినట్లు గుర్తు చేసుకున్నారు. హత్య ఘటనపై స్పందించిన హోం మంత్రి అనిత.. ప్రకాశం జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడారు. నిందితులను వెంటనే పట్టుకోవాలని ఆదేశించారు.



# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- ప్రజలకు తాగునీరు అందించాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

కొండపి (చైతన్యరథం): నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాల యంలో కొండపి నియోజక వర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు అందిం చాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ తాగునీటి సమస్యలున్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.

**యానాదుల సంక్షేమానికి కృషి**

యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. తూర్పునాయుడు పాలెం క్యాంపు కార్యాలయంలో యానాది సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయా లని, ప్రిమిటివ్ ట్రైబల్ జాబితాలో తమను చేర్చాలని కోరారు. జనాభా దామాషా ప్రాతి పదికన చట్టసభల్లో యానాది సామాజికవర్గానికి ప్రాధాన్యతివ్వాలని కోరారు. ఈ మేరకు వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పంది స్తూ యానా దుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, యానాది సామాజికవ ర్గానికి అన్నివిధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. యానాదుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు.



# ఇంటి నిర్మాణానికి రోడ్డు స్థలం



- గత వైసీపీ ప్రభుత్వంలో అధికారుల నిర్వాకం
- చర్యలు తీసుకోవాలని ప్రజావినతుల్లో ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన హౌసింగ్ చైర్మన్ తాతయ్యబాబు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం గ్రీవెన్స్‌లో ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అర్జీలు స్వీకరించారు. పబ్లిక్ రోడ్డును ఆక్రమించిన పెద్ద రెడ్డయ్యను ఆక్రమణ తొలగించాలని కోర్టు ఆదేశించినా అధికారులు పట్టించుకో వడం లేదని అన్నమయ్య జిల్లా సంబేపల్లికి చెందిన ముంగర జ్యోతిర్మయి ఫిర్యాదు చేశారు. ఆక్రమించుకున్న రోడ్డు స్థలానికి జగనన్న గృహాల కోసం డాక్యుమెంట్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందని..అధికారులు వెంటనే ఆక్రమణ లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

తన భార్య పేరుపై ఉన్న ఆస్తికి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించిన అధికారులు, వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన పువ్వాడ వెంకట సుబ్బయ్య అర్జీ ఇచ్చారు. అర్జీని స్వీకరించిన తాతయ్యబాబు విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

తమ గ్రామంలో గత ప్రభుత్వంలో చేపట్టిన భూ సర్వే రైతులను సంప్రదించకుండా చేయడం వల్ల చాలా మంది రైతులు హద్దులు, దారుల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అనంతపురంజిల్లా కంబదూరు మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన ఎం.లోకన్న ఫిర్యాదు చేశాడు.

తన భార్య నాగ సుభాషిణి సెర్ప్ డిపార్ట్‌మెంట్‌లో గత 18 ఏళ్ల నుంచి పని చేస్తూ 2020లో తన తోటి ఉద్యోగులతో వెళుతుండగా కారు ప్రమాదంలో మర ణించిందని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన మేళం శివాజీ తెలిపారు. ఇద్దరు పిల్లలున్న తమ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని..ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని అభ్యర్థించారు.

పెద్దదండ్లూరు గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 313,314,316లకు ఎటువంటి డాక్యుమెంట్ లేకుండా అక్రమంగా కొంతమంది ఆన్‌లైన్ చేసుకున్నారని కడప జిల్లా జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామానికి చెందిన డి.రామ్‌మోహన్ ఫిర్యాదు చేశారు. దాన్ని డిస్ప్యూట్ ల్యాండ్‌గా పెట్టాలని ఇదివరకు అధికారులకు అర్జలు పెట్టినా పట్టించుకోలేదని తెలిపారు.

# అసత్య ప్రచారాలకు కేరాఫ్ జగన్‌రెడ్డి

- న్యాయవ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఆధారాలతోనే మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్
- లిక్కర్ మాఫియాలో వైసీపీ డొంక కదిలింది
- ఆ పార్టీ డైవర్షన్ రాజకీయాలు తిప్పికొట్టాలి
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల్లో ప్రజలు కొట్టిన చావు దెబ్బకు చిన్న మెదడు చితికి జగన్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాని స్థితిలోకి వెళ్లాడని మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ విమర్శించారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి..నేడు చట్టాలు, న్యాయం అంటూ మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ పీఏసీ సమావేశంలో జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆధారరహిత మైనవని.. అసత్య ప్రచారాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు, జగన్ పాలనలో అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు చేసే కుట్రలో భాగమే ప్రభుత్వం పై దుష్ప్రచారాలని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం కక్ష రాజకీయాలకు పాల్పడుతోం దని జగన్‌రెడ్డి ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. గత ఐదేళ్లు ప్రతిపక్ష పార్టీ నేతలు, వారి కుటుంబసభ్యులపై వేధింపులు, దాడులు, హత్యాకాండలు రాష్ట్ర ప్రజలు మరచి పోలేదన్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఆంజనేయులు అరెస్ట్ చట్టప్రకారం ఆధారాలతో సహా జరిగిందన్నారు. దానిని రాజకీయంగా చిత్రీక రించి న్యాయవ్యవస్థను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కోర్టు ఏ విష యంలోనూ ప్రభుత్వ తీరును తప్పు బట్టలేదు..జగన్‌రెడ్డి పాలనను వందలసార్లు తప్పు పట్టింది. ఇదే ఆయన తప్పుడు ప్రచారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

**లిక్కర్ మాఫియా డొంక కదిలింది**

నాడు లిక్కర్ మాఫియాతో రూ.లక్షల కోట్లు దోచుకున్నారు. విషపూరిత మద్యం తాగి రాష్ట్రంలో సుమారు 35లక్షల మంది అనారోగ్యానికి గురయ్యారు. 30 వేల మం దికి పైగా జే బ్రాండ్స్‌కు బలయ్యారు. జగన్‌రెడ్డి పాలనలో కేవలం కమీషన్ల రూపంలోనే రూ.3,112 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారు. ఏప్రిల్ 18న సిట్ విచారణకు హాజరైన మాజీ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్వయంగా మద్యం పాలసీ



గురించి మా ఇంటిలో అనేక సార్లు చర్చలు జరిగాయని చెప్పారు. విజయసాయిరెడ్డి ఈ రోజు ట్వీట్ చేస్తూ.. ఏపీ లిక్కర్ స్కామ్‌లో నా పాత్ర విజిల్ బ్లోయర్.. తప్పించుకు నేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరుని లాగుతున్నారు. ఏ రూపాయి నేను ముట్టలేదు. లిక్కర్ దొంగల బట్టలు సగమే విప్పారు. వారి మిగతా బట్టలు విప్పేందుకు నేను పూర్తిగా సహకరిస్తానని చెప్పడంతో వైసీపీ అగ్రనేతల్లో అలజడి మొదలైంది. మద్యం కుంభ కోణం లో ప్రధాన సూత్రధారి వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అని సిట్ విచారణలో బయట పడింది. వ్యక్తిగత కక్షలుగా చిత్రీకరించడం ద్వారా జగన్ న్యాయ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. జగన్‌రెడ్డి హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు, అవినీతి, అక్రమ ఇసుక తవ్వకాలు, భూ కబ్జాలు వంటి అంశాలపై జగన్ సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, చట్టప్రకారం పాలన సాగిస్తోంది. రాష్ట్రంలో భయానక వాతావరణం ఉందని, వ్యవస్థలు దిగజారాయని చెప్ప డం ద్వారా ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం జగన్‌రెడ్డి చేస్తున్నారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగై అభి వృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయి. రాజకీయ లబ్ధికోసం, తమ పాలనలో వైఫల్యాలు కప్పిపుచ్చేందుకే జగన్ ఆరోపణలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిజాయితీగా, పారదర్శకంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజ లు వాస్తవాలు గుర్తించి జగన్ డైవర్షన్ రాజకీయాలు తిప్పికొట్టాలని కోరారు.

# విద్యుత్ లైన్ మార్పిడికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బలిజిపేట (చైతన్యరథం): బలిజిపేట మండలం చిలకలపల్లి గ్రామం ఎన్టీఆర్ కాలనీలో విద్యుత్తు సమస్యను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పరిష్కరించారు. ఆ కాలనీలో విద్యుత్తు లైన్ల మార్పిడికి మంగళవారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కాలనీలోని గృహాల మీదుగా 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యుత్ లైన్ల మార్పిడికి రూ.42.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగల తగిలి ప్రమాదానికి గురై మృతి చెందిన కె.శ్రీను బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పరామర్శించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్.ఈ చలపతిరావు, డీఈ గోపాలరావు నాయుడు, ఏడీఏ రమణారావు, టీడీపీ మండల అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో రూ.17 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

గాజువాక (చైతన్యరథం): జిల్లాలోని గాజువాక నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 15 మంది బాధితులకు రూ.17 లక్షలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం గాజువాక టీడీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ సమన్వయకర్త పి.శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ చెక్కుల పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 9 నెలల కాలంలోనే బాధితులకు సుమారు రూ.60 లక్షల మేర సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్లు పల్లా తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# మన్యంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న 'క్షయ'

## • సకాలంలో గుర్తిస్తే నివారణ సులభమే... ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి వెల్లడి


పాడేరు (చైతన్యరథం): అంటువ్యాధుల్లో ఒకటైన 'క్షయ'ను సకాలంలో గుర్తిస్తే నివారణ సులభం. గిరిజన ప్రాంతాల్లో పోషకాహార లోపం, అవగాహన లేకపోవడం తదితర కారణాలతో మహమ్మారి విజృంభిస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి సహకారంతో గీతం వైద్య కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.రాజ్యలక్ష్మి నేతృత్వంలో జరిగిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ప్రాజెక్టులో భాగంగా గుర్తించిన క్షయ బాధితులను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విశాఖలోని టీబీ ఆసుపత్రికి అనుసంధానం చేసి, చికిత్స చేయించారు. దీంతో ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఫలితాలు కాస్త ఆశాజనకంగా ఉన్నాయి.

**సర్వే జరిగిందిలా :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లోని గ్రామాల్లో సర్వే చేశారు. గిరిజనులతో సులభంగా మమేకమయ్యేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన ఏడుగురిని వాలంటీర్లుగా నియమించుకున్నారు.

**ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ :** ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ చేశారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఎడతెరిపి లేని జ్వరం, దగ్గు, ఆకలి వేయకపోవడం తదితర టీబీ లక్షణాలున్నాయేమో పరిశీలించారు. మూడు మండలాల్లో అనుమానిత లక్షణాలున్న దాదాపు 1,300 మందికి నాలుగు దఫాలుగా ఛాతీ ఎక్స్‌రే తీయించారు. అందులో 120 మంది క్షయతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారిలో ఎనిమిది మంది చిన్నారులే.

**వారికి పౌష్టికాహారం :** కొన్ని గ్రామాల్లో తాత్కాలిక ప్రాతిపదికన మొబైల్ ఎక్స్‌రే స్టేషన్ ఏర్పాటు చేశారు. రూ.7 లక్షల విలువైన ట్రూనాట్ మిషన్‌ను హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఒక ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించి, అక్కడే పరీక్షలు చేశారు. బాధితులందరికీ చికిత్స అందించి, పోషకాహార లోపంతో బాధపడుతున్న వారికి పౌష్టికాహారం అందజేశారు.

**వైద్యానికి ఆసక్తి చూపట్లేదు :** పట్టణ ప్రాంత ప్రజల్లో వ్యాధి లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదిస్తారు. సరైన రవాణా సదుపాయాలు లేకపోవడం, రోజంతా పని పోతుందని, తదితర కారణాలతో గిరిజనులు పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవడానికి ఆసక్తి చూపట్లేదని గీతం వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సి.రాజ్యలక్ష్మి తెలిపారు. పోషకాహార లోపం ఉన్నవారిలో క్షయ తీవ్ర రూపం దాల్చుతుందని స్పష్టం చేశారు. చిన్నచిన్న నివాసాల్లో వెలుతురు సరిగా రాకపోవడంతో ఇంట్లో ఒకరికి వ్యాధి సోకితే మిగిలిన వారికి సంక్రమించే అవకాశాలెక్కువన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గిరిజనుల్లో అవగాహన పెరిగిందని జిల్లా అధికారులు ప్రశంసించారని గుర్తుచేశారు.



# పాడేరులో దంచికొట్టిన భారీ వర్షం... అకాల వర్షానికి అవస్థలు



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఏజెన్సీలో భారీ వర్షం కురిసింది. పాడేరులో వడగళ్ల వాన పడింది. మరోవైపు డుంబ్రిగూడ, హుకుంపేట మండలాల్లో వాన దంచికొట్టింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల కాలువలు, డ్రైనేజీలు పొంగిపొర్లాయి. దీంతో వాహనదారులు, తోపుడు బండ్ల వ్యాపారస్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. జి.మడుగుల మండలం నుర్మతి– కొత్తూరు వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో మద్దిగరువు వెళ్లిన ఆర్టీసీ బస్సు అవతలే ఉండిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అనంతరం వారు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ స్వస్థలాలకు బయల్దేరారు. మరోవైపు చెట్టు కూలిన సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని జేసీబీ సహాయంతో చెట్టును తొలగించారు.

# పాఠశాలల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు కృషి చేయాలి : కూన



ఆముదాలవలస (చైతన్యరథం): పూర్వవిద్యార్థులు గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధికి కృషిచేసి విద్యాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పిలు పునిచ్చారు. పట్టణంలోని మెట్ట క్కివలస ప్రభుత్వోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం ముంబైలో విధులు నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ఏజీఎం వై.శ్రీనివాసరావు ఆ బ్యాంక్ ఆర్థికసాయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లస్ యూవీ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీచైర్‌పర్సన్ తమ్మినేని గీతాసా గర్, ఎస్ఎంసీ చైర్మన్ దూసి సీతారాం, నాయకులు మొదలవలస రమేష్, ఎన్ని శ్రీదేవి, తంగి గురయ్య, రాజేంద్ర, మురళీధర్, బోర గోవిందరావు, రవీంద్రబాబు, ఎంఈవో రాజేంద్రప్రసాద్, హెచ్ఎంబి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఫఊయల పథకం ద్వారా పసిపిల్లలను సంరక్షించుకోవచ్చని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు.ఆమదాలవలస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఆయన ఊయల కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పసిపిల్లలు వద్దనుకొనేవారు ప్రభుత్వఆసుపత్రుల్లో ఏర్పాటుచేసిన ఊయలలో వేయలని కోరారు. సమస్యలు పరిష్కారానికే పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. సోమవారం రాత్రి బూర్జలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమక్షంలో అధికారులతో సమీక్షించారు. కార్య క్రమంలో రామకృష్ణంనాయుడు, విశ్వ ప్రసాద్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక చేపట్టిన జిల్లా కలెక్టర్ నాగరాణి



భీమవరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 237 అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీ క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులను విన్నవించిన సమస్యలలో కొన్ని.. తమ కుమారుడికి ఎకరం పొలం రాసి ఇచ్చామని, అతడు హైదరాబాద్‌లో ఉంటూ తమను చూడడం లేదని తిరిగి ఆస్తి మాకు అప్పగింగి న్యాయం చేయాలని తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామానికి చెందిన పెరుమళ్ళ సత్యనారాయణ దంపతులు అర్జీని సమర్పించారు. ఆకివీడు మండలం సిద్దాపురం, చిన్నమిల్లి గ్రామాల పరిధిలో జిరాయితీ పట్టా భూములు ఫిషర్‌మెన్ సొసైటీ భూములలో కేంద్ర ప్రభుత్వం పరిష్కారంలో ఎన్‌జీడబ్ల్యు ఎల్ ఆమోదం మేరకు తమ భూములు ఇప్పించాలని కోనాల ఏసు పాదం, కర్ర మోషే, ఉచ్చుల చెల్లయ్య కోరారు. తన భూమి ఆక్రమణకు గురైందని, సర్వే చేయించి హద్దులు చూపాలని పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామానికి చెందిన బొక్క చంద్రావతి కోరారు. ఇరగవరం మండలం తూర్పు విప్పర్రులో కాలువ గట్టును ఆక్రమించుకుని ట్రాక్టర్లు వెళ్లకుండా, వ్యవసాయ పనులకు ఆటంకం కల్పిస్తున్నారు. చర్యలు తీసుకోవాలని రైతులు ఎ.సూర్యనారాయణ, ఎ.లక్ష్మీనరసింహారావు కోరారు. రహదారికి తూములు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పెంటపాడు మండలం పరిమెళ్లలో రహదారికి అక్రమంగా మురుగు తూములను పెట్టి ఇబ్బందులు కలిగిస్తున్నారని గ్రామానికి చెందిన చవ్వాకుల వెంకటలక్ష్మి కోరారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నా రాయణ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జీవీఎంసీ మేయర్ ఎన్నిక

విశాఖ(కార్పొరేషన్): విశాఖ నగరపాలక సంస్థ మేయర్ పదవికి 28న ఎన్నిక నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నోటిఫికేషన్ విడుదల చేశారు. జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఇటీవల ఆమె పదవిని కోల్పోయారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి చెందిన కార్పొరేటర్లలో ఒకరిని జీవీఎంసీ మేయర్గా ఎన్నుకోనున్నారు.

## పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు మన చంద్రన్న

- కష్టాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని సీఎం సహాయ నిధితో ఆదుకుంటున్నామన్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు మన చంద్రన్న అని కష్టాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని సీఎం సహాయ నిధితో ఆదుకుంటున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం గోరంట్ల వారి కార్యాలయం నందు కొంతమూరు గ్రామానికి చెందిన కనకాల అమృత 25000/- రూపాయలు, చింతపల్లి వీరబాబు 60000/- రూపాయలు, సోమంచి సుబ్బలక్ష్మి 1,52,742/- రూపాయలు, పిడింగొయ్యి గ్రామానికి చెందిన ఈలి శ్రీనుకు 64565/- రూపాయలు, రాజోవోలు గ్రామానికి చెందిన బాకలపూడి సుబ్రహ్మణ్యంకు 1,62,000/- రూపాయలు, కొత్తూరు వీరేంద్ర కుమార్ 55180/- రూపాయలు, జేగురుపాడు గ్రామానికి చెందిన వనమాలి నాగేశ్వరరావుకు 1,87,746/- రూపాయలు, గరగపాటి వినోద్ కుమార్ కు 50000/- రూపాయలు, దుళ్ల గ్రామానికి చెందిన చప్పిడి చల్లారావుకు 33147/- రూపాయలు, కడియం గ్రామానికి చెందిన శాఖ రమేష్ కు 1,69,788/- రూపాయలు, గోపిశెట్టి వీరబాబుకు 80857/- రూపాయలు, తొర్రేడు గ్రామానికి చెందిన షేక్ గౌసియా బేగంకు 49116/- రూపాయలు, 16వ వార్డుకు చెందిన చింతల రాజుకు 90000/- రూపాయలు 13 మంది లబ్ధిదారులకు మొత్తం కలిపి 13.75 లక్షల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉదారంగా రాష్ట్రంలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది పేదలకు సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈరోజు 13 మంది లబ్ధిదారులకు 13.75 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో అందిస్తున్నామని తెలిపారు. ఎవరికైతే ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వర్తింపు లేకుండా అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న, పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా, ఇంత ఉదారంగా పేద ప్రజలకి కోట్లాది రూపాయలు పెంచించి వారి కుటుంబాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, చాపల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గండి సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): ఎన్ని అవాంతరాలెదురైనా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు గండిరూపంలో తలెత్తిన జటిల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేంతవరకూ అవిశ్రాంతంగా శ్రమిస్తామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. నిపుణుల పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన చేపట్టిన పరిష్కార చర్యలతో 48గంటల్లో సమస్య కొలిక్కివచ్చే అవకాశాలను మరింత మెరుగుపర్చినట్లు వెల్లడించారు. ఏలూరు మల్కాపురం వద్దనున్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు గండిపడిన సమస్య తిరిగి పునరావృతమైంది. ఒకచోట గండి పూడ్చితే మరోచోట ఆ సమస్య ఉత్పన్నమవుతూండడంతో ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఈ అంశం పెనుసవాల్‌గా మారింది. దీనిపై ప్రత్యేక దృష్టిసారించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సమస్యను నిపుణుల దృష్టికి తీసుకెళ్ళి, వారిని ఏలూరుకు రప్పించారు. దీంతో మంగళవారం స్థానిక మల్కాపురానికి బృందం చేరుకుంది. అనంతరం అక్కడకు వెళ్ళిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబులు ఇంజనీర్ ఇన్ చీఫ్ మరియన్న, రాజమండ్రి పబ్లిక్ హెల్త్ ఎఇ పాండురంగారావులతో మాట్లాడారు. మ్యాప్ సహాయంతో మొత్తం సమస్యను వారికి వివరించారు. ఈక్రమంలో క్రాస్‌బండ్‌ను గ్రావెల్‌తో నింపే చర్యలను చేపట్టేందుకు సిబ్బందిని అధికారులు సంసిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... 48గంటల్లో సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రెండు షిఫ్టులుగా సిబ్బందిని నియమించి నిరంతరాయంగా శ్రమించి, అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరియన్న మాట్లాడుతూ 13 నుండి 14 మీటర్ల లోతులో ఊటబయటకు పోతోందని, దాన్ని అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

# ఉత్తరాంధ్ర ప్రయోజనాలకే ప్రాధాన్యం

**●తారక రామ తీర్థసాగర్ పూర్తికి సత్వర చర్యలు : మంత్రి నిమ్మల రామానాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): ఉత్తరాంధ్రలోని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజల రుణం తీర్చుకోవడంలో భాగంగా ఇక్కడి సాగునీటి ప్రాజెక్టుల త్వరితగతిన పూర్తి చేయడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మంగళవారం ఆయన ఉత్తరాంధ్ర జలవనరుల సందర్శనలో భాగంగా తారకరామ తీర్థ సాగరం బ్యారేజ్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత టీడీపీ పాలనలో 90 శాతం పనులు పూర్తి చేసిన ఈ బ్యారేజీని గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. తారకరామ తీర్థ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్‌కి 176 కోట్లు ఇవ్వాల్సి ఉందని మంత్రి వివరించారు. విజయనగరం పట్టణానికి భోగాపురం ఎయిర్పోర్ట్ కు నీరందించడంలో రామతీర్థసాగర్ ఎంతో కీలక మన్నారు. కాబట్టి తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అప్పులు వారసత్వంగా ఇచ్చి వెళ్లినా, ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా బకాయిలు చెల్లిస్తున్నట్లు మంత్రి వివరించారు. బ్యారేజ్ నిర్వహణకు సంబంధించి పూర్తి దృష్టి పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరాంధ్రకు తెలుగుదేశానికి, నేడు ఎన్డీఏ కూటమికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు నాడు టీడీపీకి, నేడు ఎన్డీఏ కూటమికి తెలిపిన మద్దతు 2024 చారిత్రక విజయంలో కీలక పాత్ర పోషించిందని ఆయన కొనియాడారు. ఉత్తరాంధ్ర లోని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ప్రజల ఋణం తీర్చుకోవాలని చంద్రబాబు చెప్పారని, ఈ ప్రాంత ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా పెట్టుకుని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జై ఎన్టీఆర్ సింగపూర్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




అమరావతి / సింగపూర్ (చైతన్యరథం): జై ఎన్టీఆర్ సింగపూర్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి ఏపీ సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధికి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు కార్యదక్షతను అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రతి ఒక్కరు ఇందులో బాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథులు హాజరైన ఆలపాటి రాజాకి, జై ఎన్టీఆర్ సింగపూర్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జై ఎన్టీఆర్ సింగపూర్ సభ్యులు కన్నెగంటి రేణుకుమార్, మద్దుకూరి సర్వేశ్, భీమినేని వెంకట్, కంచేటి కరుణాకర్, నవీన్ గుంటుపల్లి, సురేష్ తూమాటి, పెంట్యాల వాసు, ముప్పాళ్ల శ్రీనివాస్, దివ్య వల్లభనేని, విజయవాణి పాటు 100 మంది పైగా సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యి చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యకర్తను కుటుంబ సభ్యునిగా భావించేది టీడీపీయే

**●వారి సంక్షేమానికి కృషి చేయడం మా కర్తవ్యం**

**●మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా మొత్తం అందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కార్యకర్తను కుటుంబ సభ్యునిగా భావించి వారి సంక్షేమానికి పాటుపడే ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ ఇతర పార్టీలకు ఆదర్శమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. కార్యకర్తకు బీమా సదుపాయం కల్పించి వారికి ఆర్థిక భరోసా కల్పించే పార్టీ తమ టీడీపీ అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల మృతిచెందిన 33వ వార్డు టీడీపీ కార్యకర్త పొన్నాడ వెంకట రవికుమార్ కుటుంబానికి రూ.5 లక్షల బీమా నగదు మొత్తం నామిని అయిన రవి కుమార్ సతీమణి వనిత బ్యాంకు ఖాతాకు జమ కాగా మంత్రి లోకేష్ పంపిన లేఖను మంగళవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆమెకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం, శ్రేయస్సు కోసం పాటుపడే టీడీపీ వారి కుటుంబానికి కూడా అండగా ఉంటుందని అన్నారు. కార్యకర్తకు వచ్చే రూ.5 లక్షల బీమా మొత్తం ఎవరి ప్రమేయం లేకుండానే మృతుడి కుటుంబ సభ్యుల్లో నామిని బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని ఆయన తెలిపారు. ఆ విధంగానే మృతి చెందిన పొన్నాడ వెంకట రవి కుమార్ సతీమణి వనిత బ్యాంకు ఖాతాలో బీమా మొత్తం రూ.5 లక్షలు జమ అయిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పార్టీ కోసం పని చేసిన రవి కుమార్ లేకపోయినా ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. వారి పిల్లల చదువుల కోసం తమవంతు సహాయ సహకారాలు అందచేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. రవికుమార్ కుటుంబానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఒక లేఖ పంపించారని, తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు కార్యకర్తగా పొన్నాడ వెంకట రవి కుమార్ ఎంతోసేవ చేశారని, కష్టకాలంలో పార్టీ వెన్నంటి నడిచారని ఆయన అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటని ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. రవి కుమార్ సతీమణి వనిత పేరున బ్యాంకు ఖాతాలో జమ అయిన బీమా మొత్తం రూ.5 లక్షల గురించి ఆమెకు ఆలేఖ ద్వారా తెలియ చేసినట్లు కూడా ఆయన చెప్పారు. అలాగే ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. అది తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలు, వారి కుటుంబం పట్ల ఉండే అభిమానం, అంకితభావం, బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రవి కుమార్ సతీమణి వనిత మాట్లాడుతూ కార్యకర్తలకూ బీమా సదుపాయం ఉంటుందని తెలిసి ఎంతో ఆశ్చర్యం, సంతోషం కలిగిందని,తన భర్త అకాల మరణంతో బాధలో ఉన్న తమ కుటుంబానికి ఈ బీమా మొత్తం కొంతవరకు భరోసా కల్పించిందని, అది కాకుండా స్వయంగా రాష్ట్ర మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమకు లేఖ ద్వారా సంతాపం తెలియచేసి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఎంతో ఆత్మ స్థైర్యం కలిగిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తమ కుటుంబానికి అండగా నిలిచి, తన ఇద్దరు పిల్లల చదువులకు సాయం అందిస్తామని ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు కూడా వనిత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు మరుకుర్తి రవి యాదవ్, హరి బెనర్జీ, సాల్మన్ రాజు, శ్యామ్, దుత్తరపు గంగాధర్, నేమాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నీ ఉపన్యాసాలు వినే తీరిక... నీతో చెప్పించుకునేంత ఖర్మ చంద్రబాబుకు లేదు

- మాజీ ఎంపీ కేశినేని నానికి టీడీపీ నేత బుద్దా వెంకన్న కౌంటర్



విజయవాడ (చైతన్యరథం): మాజీ ఎంపీ కేశినేని నానిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అయ్యా కేశినేని నాని.. నీకు ఎంపీ సీటు ఇవ్వలేదని ముందు నుంచి నీ తమ్ముడిపై ఏదో ఒక ఆరోపణలు చేస్తూనే ఉన్నావ్. నాడు నీ సొంత తమ్ముడి భార్యపైన కేసు పెట్టావ్. నేడు సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడుతున్నావా. కేశినేని శివనాథ్ ఇంజనీరింగ్ క్లస్టర్ కంపెనీకి ల్యాండ్ ఇవ్వకూడదని అడ్డుపడుతున్నావ్' అని బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బ్యాంకులకు రుణాలు కట్టాల్సి వస్తోందని కార్మికులకు జీతాలు చెల్లించాల్సి వస్తుందని ట్రావెల్స్ బోర్డు తిప్పేసి, కొన్ని "వేల కోట్లకు పంగనామం" పెట్టిన నువ్వా ఇలాంటి నీతులు చెబుతుంది. ఎవరెవరికి ఏం చేయాలో, ఏ పరిశ్రమలను ఏపీకి ఎలా తీసుకురావాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి బాగా తెలుసు. మధ్యలో నీ ఉపన్యాసాలు వినే తీరిక, నీతో చెప్పించుకునేంత ఖర్మ చంద్రబాబుకి లేదు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పక్కన చేరావ్ అని ప్రజలు నిన్ను ఛీ కొట్టారు.. మర్చిపోయావా. రాజకీయాల నుంచి దూరమైపోతున్నానని చెప్పి నేడు మళ్లీ ఏం ఆశించి ఇలాంటి ట్వీట్లు పెడుతున్నావ్' అని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు.

## పీఆర్ఎస్ ఆంజనేయులు పరిధి దాటి వ్యవహరించారు



గుంటూరు (చైతన్యరథం): ముంబయి నటి జత్వానీ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు తన పరిధి దాటి వ్యవహరించారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడారు. "వైకాపా హయాంలో నా ఫోన్లు కూడా పోలీసులు ట్యాప్ చేశారు. ఓ సామాజిక వర్గ మాజీ ఎమ్మెల్యేతో మాట్లాడానని నన్ను టార్గెట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో పీఎస్ఆర్ ఆంజనేయులుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి" అని డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు.

## 23న డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం

గుంటూరు (చైతన్యరథం): డీఎస్సీ 2025కు సిద్ధమవుతోన్న అభ్యర్థులకు ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి ఎస్ వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న సాయంత్రం 5:30 గంటలకు ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలోని పోటీపుస్తక విభాగంలో డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లోని డీఎస్సీ 2025 పరీక్షలకు సిద్ధమవుతోన్న అభ్యర్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): వేసవికాలం మొదట్లోనే ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేటపాలెం సెంటర్ నందు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటిరోజు స్వయంగా కొండయ్య మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ... వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది. అందుకే చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం. ఇక రోడ్డుపైకి వస్తే మండుటెండలో దాహార్తి వేస్తూ ఉంటుంది. అందుకని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈచలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల పర్చూరు తెలుగుదేశం జనసేన సమన్వయకర్త పోగడదండ రవికుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, పల్లపోలు శ్రీనివాసరావు, శివ నాగమల్లేశ్వరి, బాలకృష్ణ, నాగు, కూటమి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చట్టానికెవరూ అతీతులు కారు... ఆయన పీఎస్ఆర్ ఆంజనేయులు కాదు... వైఎస్ఆర్ ఆంజనేయులు : ధూళిపాళ్ల



పొన్నూరు (చైతన్యరథం): ఇంటెలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులుపై తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆంజనేయులు అధికార అహంకారంతో 'వైఎస్ఆర్ ఆంజనేయులు'గా వ్యవహరించారన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు.. చట్టానికెవరూ అతీతులు కారనేందుకు నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వంలో ఏసీబీ డీజీగా ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులే కాకుండా, గతంలో తనతో విభేదాలున్న వ్యక్తులు, మహిళలను తన అధికారాన్ని ఉపయోగించి తప్పుడు కేసులతో అరెస్ట్ చేసి వేధించిన తీరు చూసామన్నారు. తన అపరిమితమైన అధికారాన్ని ఉపయోగించి ఎంతో మందిని బెదిరించి, తనకున్న అధికార పరిధిని దాటి అక్రమ కేసులు బనాయించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. ఎంతోమంది మహిళల కన్నీటికి పీఎస్ఆర్ ఆంజనేయులు కారకుడని, రాష్ట్ర యువతీ యువకుల భవిష్యత్తుని అంధకారం చేసిన వ్యక్తి అని ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ఏపీపీఎస్సీ సెక్రటరీగా ఉండి పరీక్షా పత్రాలు అంశంలో అవకతవకలకు పాల్పడి ప్రతిభ ఉన్న విద్యార్థులకు కాకుండా పైరవీకారులకు పెద్దపీట వేసిన దుస్థితి గత ప్రభుత్వంలో చూశామన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేసి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడిన ఒక పోలీస్ అధికారిని మొదటి సారి రాష్ట్ర ప్రజలు చూసారన్నారు. అధికార మదం.. అధికార దుర్వినియోగం చేసే అధికారులు చట్టం నుండి తప్పించుకోలేరనేది ఈ అరెస్టుతో తేటతెల్లం అయిందని ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు.

## చంద్రబాబుపై నోరు పారేసుకుంటున్న రోజాకు తగిన గుణపాఠం చెప్తాం

- హెచ్చరించిన గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నారని, మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే తగిన గుణపాఠం చెప్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... వైసీపీ నేతల మాటలు రోజురోజుకి శృతి మించి పోతున్నాయని, చేసిన అకృత్యాలకు ఈ రోజు మూల్యం చెల్లించుకుంటున్నారని ఒక మహిళను నిర్బంధించి, చిత్ర హింసలు పెట్టిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయితే దానిని కూడా అక్రమం, అధర్మం అంటూ మాట్లాడుతూ, ఒక దుర్మార్గమైన వ్యక్తికి మద్దతుగా నిలవటం చూస్తుంటే, మహిళలు రోజాను చూసి అసహ్యించుకుంటున్నారు. చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్మెంట్, ఫైబర్ నెట్ కుంభకోణాలు అంటున్న రోజా వైఖరి చూస్తుంటే దొంగే, దొంగా అని అరిచినట్లు ఉందన్నారు. వైసీపీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పంచభూతాలను సైతం వదలకుండా దోచేసి, నేడు నీతి వాక్యాలు బోధిస్తే నమ్మడానికి ప్రజలుఎవరు సిద్ధంగా లేరు. ఆడుదాం ఆంధ్రా పేరుతో ఆర్కే రోజా చేసిన స్కాం పై త్వరలోనే విచారణ మొదలు కాబోతున్నదని, రోజా జైలుకి వెళ్ళటానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. టీడీపీ ఎమ్మెల్యే లను ప్రజలు చెప్పుతీసుకుని కొడతారన్న రోజా వ్యాఖ్యలు ఆమె దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. వైసీపీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఇష్టానుసారం దోచుకుని తింటే, 5ఏళ్ళు కంటికి కనపడకుండా తిరిగారని ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు ఆయన సొంత డబ్బుతో అమరావతిలో ఇంటి నిర్మాణానికి స్థలం కొనుగోలు చేశారని, జగన్ రెడ్డి లాగా ప్రజాధనాన్ని దోచుకొని తిని బెంగుళూరు ప్యాలెస్‌లు నిర్మించుకోవడం లేదన్న విషయం రోజా గుర్తు పెట్టుకోవాలి. అవినీతి నేతలతో నిండిపోయిన పార్టీ అవినీతి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించటమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవిశ్రాంతం పని చేస్తూ, పెట్టుబడులు తీసుకొని వస్తే, దాని మీద కూడా విషం చిమ్ముతున్నారని, ఇకనైనా ఇటువంటి చిల్లర వ్యాఖ్యలు మానుకోకపోతే, వైసీపీకనుమరుగుకాక తప్పదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు.


## తెలుగుయువత నాయకుడిపై వల్లభనేని వంశీ అనుచరుల దాడి



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం మండలం సావరగూడెంలో తెలుగు యువత గన్నవరం మండల అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు చీమలదండు రామకృష్ణపై మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులు సోమవారం దాడికి పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. ఈ నెల 19వ తేదీ గ్రామ సచివాలయం వద్ద జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ సమావేశంలో స్థానికంగా జరుగుతున్న అభివృద్ధిని గతంలో కొందరు అడ్డుకున్నారంటూ మాజీ ఎమ్మెల్యే వంశీ ముఖ్య అనుచరుల్లో ఒకరైన సర్పంచి అట్ల నాగేశ్వరరావు పరుష పదజాలంతో తీవ్ర విమర్శలు చేశారు. స్పందించిన రామకృష్ణ సచివాలయం పేరుతో రూ.50 లక్షల మట్టిని కొట్టేసింది ఎవరన్నది గ్రామస్థులందరికీ తెలుసన్నారు. దానిని తమకు అవమానంగా భావించిన సర్పంచి కుమారులు అట్ల శ్రీనివాసరావు, సురేష్‌లు గన్నవరం వెళ్తున్న రామకృష్ణను అడ్డగించారు. సర్పంచి నాగేశ్వరరావుకు చెందిన గోదాం వద్ద పథకం ప్రకారం గొడవకు దిగారు. ఈ క్రమంలో రామకృష్ణ గుండెలపై కరేటి దుర్గాప్రసాద్, శివ, కూసం రామకృష్ణ, తోట సురేష్‌త కలిసి పిడిగుద్దులు కురిపించి దాడికి పాల్పడ్డారు. గడ్డ పలుగుతో పొడిచేందుకు యత్నించగా తప్పించుకునే క్రమంలో రామకృష్ణ తలకు స్వల్ప గాయమైంది. స్థానికులు క్షతగాత్రుడిని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో అమరావతిలో ఎన్టీఆర్ భారీ విగ్రహం

అమరావతి నగర అభివృద్ధిలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే మరో పని చేయాలని నిర్ణయించింది. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన రాజకీయ నాయకుడు, దిగ్గజ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) స్మారకంగా భారీ విగ్రహాన్ని నీరుకొండ గ్రామం వద్ద ఏర్పాటు చేయనుంది. ఈ భారీ విగ్రహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. అమరావతిలో భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది రాష్ట్ర సాంస్కృతిక విలువలు, వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఉండనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.



# పొగాకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## మంత్రి డాక్టర్ డోలా, ఎమ్మెల్యే విజయకుమార్ హామీ

ఒంగోలు, (చైతన్యరథం): పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని పొగాకు వేలం కేంద్రాన్ని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్‌విజయకుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్ల గురించి బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులు, ధరల గురించి రైతులు, రైతు సంఘ నాయకులతో మాట్లడారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ, ఎక్కువగా నో బిడ్లు వస్తున్నాయని దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్నాటకలో పొగాకు కొనుగోళ్లు ముగిశాయని ఈ నేపథ్యంలో ఇక్కడ కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. లో గ్రేడ్ ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయని ఈ విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యల తీసుకుంటామన్నారు. బిడ్లు, ధరల గురించి కొనుగోలుదారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో కూడా ధరలు లేని పరిస్థితుల్లో తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. ఇప్పుడు కూడా రైతుల నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.







# రగ్బీ నేషనల్ క్రీడలకు ఎంపికైన పాండు నాయక్

## రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): అస్సాం రాష్ట్రంలోని దిస్‌పూర్ పట్టణంలో ఈనెల 25 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరగనున్న రగ్బీ నేషనల్స్ క్రీడలకు ప్రకాశం జిల్లా నుండి ఎంపికైన గిద్దలూరు మండలం, వెల్లుపల్లె గ్రామానికి చెందిన జరుబుల రమణ నాయక్ కుమారుడు పాండు రంగ నాయక్ మంగళవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి యువకుడిని అభినందించి భవిష్యత్తులో క్రీడల్లో రాణించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అస్సాం రాష్ట్రంలో జరిగే క్రీడల్లో పాల్గోనేందుకు ప్రోత్సాహకంగా రూ. 25వేలు ఆర్థిక సహాయం అందచేశారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ప్రతిభ కనపరచి, గ్రామానికి, నియోజకవర్గానికి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొని రావాలని యువకునికి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వెల్లుపల్లె గ్రామ నాయకులు బద్రి గోపాల్ రెడ్డి, కంకర వెంకట రెడ్డి, కంకర రామశంకర్ రెడ్డి, సుగాలి వెంకటేశ్వర నాయక్, దొంతర రామయ్య, తిరుపతయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కొత్త బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఆవరణములో డిపోకు నూతనంగా కేటాయించిన బస్సులను గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు మొదటగా టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేశారు. పచ్చజెండా ఊపి, మూడు నూతన ఆర్టీసి బస్సులను ప్రారంభించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు 3 నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగింది అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను అన్నీ రూట్లకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులతో డిపో మేనేజర్, సిబ్బందితో కలిసి గిద్దలూరు డిపో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఆర్టీసీ డీఎం చంద్రశేఖర్, జడ్పీటీ సీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బారాషహీద్ దర్గాపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక గౌరవం

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో బారాషహీద్ దర్గాలో 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బారాషహీద్ దర్గా ముఖద్వారాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ముస్లిం పెద్దల సలహాలు, సూచనలతోనే బారాషహీద్ దర్గాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బారా షహీద్ దర్గా అభివృద్ధి కోసం గత 11 సంవత్సరాలుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జూలై నెలలో రొట్టెల పండుగ నాటికి ఒక ముఖ ద్వారం ప్రారంభించే విధంగా పనిచేస్తున్నామన్నారు. సీఎంచంద్రబాబునాయుడుకు బారాషహీద్ దర్గా పై ప్రత్యేకమైన గౌరవం ఉందన్నారు. మంత్రి నారాయణ, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తా. పై కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అక్షరాస్యత సాధన దిశగా కోవూరు

## - 100 రోజుల పాటు సాగే వయోజన విద్యాకేంద్రాలతో 100 శాతం అక్షరాస్యత సాధిద్దాం
## - సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలి
## కేంద్రాల నిర్వహణకు విపిఆర్ ఫౌండేషన్ అండ - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు గ్రామంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ మొబిలైజర్స్ సమావేశంలో కలెక్టర్ ఆనంద్‌తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్‌తో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారాల కారణంగానే సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులు గుర్తించి వారికి విద్యా బోధన చేయడంలో మొబిలైజర్ల పాత్ర కీలకమన్నారు. మొబిలైజర్ల సేవకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ప్రశంశా పత్రాలు అందచేస్తామన్నారు. అలాగే వయోజన విద్యా కేంద్రాలలో విద్యనభ్యసించిన ప్రతిభావంతులైన వారికి ఉపాధి పనులలో మస్టర్స్ వేయడం లాంటి శారీరిక శ్రమ లేని విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యత అనేది అభివృద్ధికి సూచిక అన్నారు. కోవూరు నియోజకవర్గంలో 15 సంవత్సరాలు పై బడ్డ వారిలో దాదాపు 22 వేల మంది నిరక్షరాస్యులు వున్నారన్న విషయం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. 100 రోజుల పాటు నిర్వహించే ఈ వయోజన విద్యా బోధన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది మొబిలైజర్లతో పాటు 2,500 విద్యా వాలంటీర్లు భాగస్వాములు అవుతున్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు చొరవ తీసుకొని నిరక్షరాస్యులైన వయోజనులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు చదువుకోవాల్సిన అవసరం వుందన్నారు. చదువుకుంటే సామాజిక విషయాలపై అవగాహన పెరిగి ప్రభత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నట్టు ప్రతి మహిళ విద్యనభ్యసించేందుకు కొంచెం సమయం కేటాయించిలని కోరారు. సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా తలపెట్టిన వయోజన విద్యా విద్యా కేంద్రాల నిర్వహణకు సంబంధించి ఏ అవసరమొచ్చినా సహాయం చేసేందుకు వీపీఆర్ ఫౌండేషన్ సిద్ధంగా వుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సబ్సిడీ పై రైతులకు పురుగు మందులు పిచికారి చేసే స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా డిప్యూటి డైరక్టర్ అహమద్ ఆజాద్, సువర్ణ కుమారి, డ్వామా పిడి గంగాభవాని, జిల్లా విద్యా శాఖాధికారి బాలాజీ రావు, జడ్పీ సీఈవో విద్యారమతో పాటు స్థానిక అధికారులు నాయకులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# సమస్యల పరిష్కారానికి కృషి

## గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చొరవ

బనగానపల్లె, (చైతన్యరథం): బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించే ప్రయత్నం చేశారు. వేసవిలో ఎక్కువగా తాగునీటి సమస్యలు ఎక్కువగా వస్తున్న క్రమంలో వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బనగానపల్లె మండలంలోని కాపులపల్లెలో మసీదుకు ప్రహరీ గోడ, సంజామల మండలంలోని నొసం గ్రామంలో దేవాలయాన్ని దీప, ధూప, నైవేద్యం పథకం, పురోహితులకు గౌరవ వేతనం, పెన్షన్లు, సిమెంట్ రోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు వచ్చారు. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు.







# కార్మిక సమస్యలను రాజకీయం చెయ్యొద్దు

## జమ్మలమడుగు తెదేపా ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

ఎర్రగుంట్ల, (చైతన్యరథం): కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం చిలంకూరు గ్రామ సమీపంలో చిర్రాజు పల్లె, దండుపల్లె, సున్నపురాళ్లపల్లె, రంగసాపురం, పరిసర ప్రాంతాల ప్రజలతో జమ్మలమడుగు తెదేపా ఇంచార్జ్ భూపేష్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రజలతో వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి



మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ఫ్యాక్టరీలపై పెత్తనం కొనసాగిస్తున్నారన్నారు.

అలా జరగడానికి వీల్లేదని భూములు కోల్పోయిన ప్రజలు మా వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలని వాపోతున్నారని అందుకోసమే తాము యాజమాన్యాలతో ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. రాజకీయం చేయొద్దని ఫ్యాక్టరీల యాజమాన్యాన్ని కోరారు. 30 సంవత్సరాలుగా ప్రజలకు సిఎస్ఆర్ నిధులు నామమాత్రంగా విడుదల చేస్తున్నారే తప్ప ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం చేయలేదన్నారు. వారందరికీ న్యాయం చేసేంతవరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు.

# ఒక్క ఉపాధ్యాయ పోస్టూ భర్తీ చేయని వైసీపీ

## ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు
## వైసీపీపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం



అనంతపురం, (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ప్రభుత్వం మోగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం రోజున నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన గిఫ్ట్ ఇది అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఆరేళ్లు ఉపాధ్యాయ పోస్టులు ఎప్పటికైనా సాధించాలనే కలతో ఎంతో మంది నిరుద్యోగులు వేచి చూశారని, కానీ నోటిఫికేషన్లు విడుదల కాక నిరాశతో గడిపారన్నారు. ఎంతో మంది కోచింగుల కోసం ఉద్యోగాలు లేక తల్లిదండ్రులకు భారంగా ఉండలేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు వరంలా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకం 16,346పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఇదే ప్రాంతంలో నిరసనలు, ధర్నాలు చేపట్టామని, కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పైగా వారిపై కేసులు పెట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడు నిరుద్యోగులకు కలల సాకారం చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేయాల్సిందిపోయి వైసీపీ నాయకులు ఇంకా సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నారని దగ్గుపాటి ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగుల ఇబ్బందులను నేరుగా చూశారని అప్పటి నుంచే ఒక కచ్చితమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. భవిష్యత్ లో 25లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పని చేస్తున్నారని ఇప్పటికే రాష్ట్రానికి అనేక పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. భవిష్యత్ లో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

# గరిమెనపెంట గ్రామానికి ట్రాక్టర్ మంజూరు

కొండాపురం, (చైతన్యరథం):కొండాపురం మండలం గరిమెన పెంట పంచాయితీ పారిశుద్ధ్యం కోసం మంజూరు చేసిన టాక్టర్‌ను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా



ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం టాక్టర్ ను ఎమ్మెల్యే నడిపారు. కార్యక్రమంలో కొండాపురం మండలం గ్రామ నాయకులు ఉన్నారు.



# సమస్యలు పరిష్కరిస్తా

## టీడీపీ కార్యకర్తలకు మంత్రి సవిత హామీ

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం లోని కలిపి, పెదమంతురు, చిన్నమంతురు, చెరుకూరు, నల్లూరు, చొలేమర్రి పంచాయతీలోని టీడీపీ నాయకులు కార్యకర్తలతో పట్టణంలోని అతిథి గృహంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవిత సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను మంత్రి సవిత దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని నాయకులకు తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. పార్టీ ఆదేశించిన అన్ని కమిటీలను త్వరగా పూర్తి చేయాలని గ్రామంలోని నాయకులను కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని తెలియజేసిన మంత్రి సవిత ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి సవితను కలిసిన క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు

## పాల్గొన్న పలువురు పాస్టర్లు

పెనుకొండ, (చైతన్యరథం): గుడ్ ఫ్రైడే రోజు సీఎం చంద్రబాబునాయుడు క్రైస్తవులకు గుడ్ న్యూస్ అందిం చారని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ లోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్‌లో టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాస్, పలువురు పాస్టర్లు మంత్రితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గతేడాది మే నుంచి నవంబరు దాకా పెండింగ్‌లోని పాస్లర్ల గౌరవవేతనాన్ని సీఎం చంద్రబాబునాయుడు విడుదల చేయడం సంతోషకరమ న్నారు. త్వరలోనే సబ్సిడీ రుణాలు, విదేశీ విద్య, జెరూసలేం యా త్ర తదితర పథకాల అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, రాష్ట్ర కార్యదర్శి ఆంద్రూస్, క్రిస్టియన్ సెల్ నాయకులు శ్యామ్, శామ్యూల్, బైబిల్ మిషన్ పాస్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నోరు అదుపులో పెట్టుకోండి

## వైకాపా నేతలకు కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ హెచ్చరిక

ఆలూరు, (చైతన్యరథం): నాలుగు సంవత్సరాల్లో వైసీపీ భూస్థాపితం అవ్వడం ఖాయమని కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప హెచ్చరించారు, మంగళవారం మీడియాతో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీ, చైర్మన్‌గా ఇచ్చిన మాట ప్రకారం పిల్లల బాధ్యత, ఉద్యోగం ఇస్తారని, మీలా శవాల ముందు నవ్వే రాజకీయాలు మావి కాదన్నారు. ఎండీ హళ్లి సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో సంబంధం లేకున్నా వారిని, పిల్లలను ఆదుకొనే బాధ్యతను తీసుకుని, ఆయా పోస్ట్ ఇస్తామని చెప్పామని ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని ఇంచార్జ్ వీరభద్ర గౌడ, కలెక్టర్‌తో మాట్లాడి పోస్ట్ ఇంటర్వ్యూకు వెళ్ళమని చెప్తే వైసీపీ నాయకులు వాళ్ళ కుటుంబాన్ని బెదిరించి ఇంటర్వ్యూకు వెళ్లకుండా చేయడం నిజం కాదా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయరాం, కర్నూల్ జిల్లా బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబెర్ మల్లికార్జున, టీడీపీ హాలహర్వి మండల నాయకులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.






# సివిల్స్ ఫలితాలు విడుదల

**● శక్తి దూబేకి ప్రథమ ర్యాంకు**

**● సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు**

*న్యూఢిల్లీ: అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ - 2024 తుది ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలను యూపీఎస్సీ మంగళవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు.*

*కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి గతేడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. గత ఏడాది జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపీఎస్సీ.. ఇందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలను ప్రకటించింది.*

*ఈ ఫలితాల్లో 1,009 మందిని ఐఏఎస్, ఎఫ్ఎస్, ఐపీఎస్, సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ ఎ, గ్రూప్ బి సర్వీసులకు ఎంపిక చేయగా.. వీరిలో జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109, ఓబీసీ నుంచి 318, ఎస్సీ కేటగిరీలో 160, ఎస్టీ కేటగిరీ నుంచి 87మంది చొప్పున ఉన్నారు.*

*సివిల్ సర్వీసెస్ నిబంధనలను అనుసరించి సివిల్స్ సాధించిన వారిలో 230 మంది అభ్యర్థులను రిజర్వు జాబితాలో ఉంచినట్లు వెల్లడించింది.*

*ఈ ఫలితాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలుసుకోవాలనుకునే వారి కోసం ఢిల్లీలోని యూపీఎస్సీ క్యాంపస్‌లోని పరీక్షా హాల్ వద్ద కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు యూపీఎస్సీ తెలిపింది. 2024 సివిల్స్ పరీక్ష రాసిన అభ్యర్థులు.. తమ పరీక్షలు, నియామకాలకు సంబంధించి ఏదైనా సమాచారం లేదా క్లారిటీ కావాలంటే పనిదినాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల మధ్య స్వయంగా వచ్చి గానీ, 23385271, 23381125, 23098543 ఫోన్ నంబర్ల ద్వారా గానీ సంప్రదించవచ్చని సూచించింది.*

*సివిల్స్ అభ్యర్థులు సాదించిన మార్కుల జాబితాను 15 రోజుల్లోగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు యూపీఎస్సీ తెలిపింది.*

**టాప్ 10 ర్యాంకర్లు వీరే..**

*శక్తి దూబే ప్రథమ ర్యాంకు సాధించగా, హర్షిత గోయల్ (2), అర్చిత్ పరాగ్ (3), షా మార్గి చిరాగ్(4), ఆకాశ్ గార్గ్ (5), కోమల్ పునియా(6), ఆయుషీ బన్సల్(7), రాజ్‌కృష్ణ ఝూ (8), ఆదిత్య విక్రమ్ అగర్వాల్ (9), మయాంక్ త్రిపాఠి(10) ర్యాంకుల్లో మెరిశారు.*

**తెలుగు రాష్ట్రాల నుంచి...**

*సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి సత్తా చాటిన విద్యార్థుల్లో ఇ.సాయి శివాని 11వ ర్యాంకు సాధించారు. ఆమె వరంగల్ లోని శివనగర్‌కు చెందిన రాజు, రజిత దంపతుల ప్రథమ పుత్రిక. తండ్రి మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన టీజీపీఎస్సీ గ్రూప్ పరీక్షలో జోనల్ వైజ్‌లోనూ 11వ ర్యాంకు సాధించిన సాయి శివాని.. సివిల్స్ ఫలితాల్లోనూ అదే ర్యాంకు సాధించటం విశేషం. అలాగే, సివిల్స్ ఫలితాల్లో బన్నా వెంకటేష్‌కు 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్‌కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతనరెడ్డి 110, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119, చల్లా పవన్ కల్యాణ్ 146, ఎన్. శ్రీకాంత్ రెడ్డి 151, నెల్లూరు సాయితేజ 154, కొలిపాక శ్రీకృష్ణసాయి 190వ ర్యాంకులతో సత్తా చాటారు.*

# సౌదీ పర్యటనలో ప్రధాని మోదీకి ప్రత్యేక స్వాగతం

**- ఎయిర్ ఇండియా విమానానికి ఎస్కార్ట్‌గా సౌదీ ఫైటర్ జెట్‌లు**

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండ్రోజుల అధికార పర్యటన కోసం మంగళవారం ఉదయం సౌదీ అరేబియా బయలుదేరారు. సౌదీ కౌన్ డ్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న ఎయిర్‌రిండియా విమానం సౌదీ గగలతలంలోకి ప్రవేశించగానే రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 ఫైటర్ జెట్‌లు ఎస్కార్ట్‌గా నిలిచాయి. మోదీ విమానానాకి ఇరు వైపులా మూడేసి చొప్పున ఆరు జెట్ ఫైటర్లు ఎస్కార్ట్‌గా నిలిచి స్వాగతం పలికాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది.

సౌదీ అరేబియాతో చిరకాలంగా ఉన్న మైత్రీ బంధాన్ని ఈ పర్యటనకు ముందు ఒక ప్రకటనలో ప్రధానమంత్రి మోదీ గుర్తుచేసుకున్నారు. సౌదీ అరేబియాతో భారత్‌కు చిరకాల, చారిత్రక సంబంధాలున్నాయని, ఇటీవల కాలంలో ఈ సంబంధాలు మరింత ఊపందుకున్నాయని చెప్పారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ప్రజా సంబంధాలలో గణనీయమైన పురోగతిని సాధించాయని, వాటిని ముందుకు తీసుకువెళ్లడమే తన పర్యటన ఉద్దేశమని చెప్పారు. సౌదీతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరచుకునేలా నిర్ణయాలు ఉంటాయని ట్వీట్ చేశారు.



మోదీ తన పర్యటన సందర్భంగా జెడ్డాలో నివసించే భారతీయులతో ముఖాముఖీ సమావేశమవుతారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ సహకారం, ప్రాంతీయ భద్రత, కనెక్టివిటీ ఇనేషియేటివ్స్‌తో సహా పలు అంశాలను సౌదీ ప్రిన్స్‌తో మోదీ చర్చిస్తారు. ఇరుదేశాల మధ్య పరస్పర సహకారానికి సంబంధించి పలు ఒప్పందాలు జరుగనున్నట్టు చెబుతున్నారు. బైలేటరల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ కౌన్సిల్ సమావేశానికి మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో కలిసి మోదీ అధ్యక్షత వహించనున్నారు.

# ముర్షిదాబాద్ అల్లర్లకు బయటి వ్యక్తులే కారణం

**- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**



కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టం అమలుకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్లో జరిగిన హింసాత్మక అల్లర్లకు బయటనుంచి వచ్చినవారే కారణమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ముర్షిదాబాద్ అల్లర్లకు బయటి నుంచి వచ్చిన వ్యక్తులే కారణమని మండిపడ్డారు. బెంగాల్ సరిహద్దుల నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన కొందరు గూండాలు యువకులను రెచ్చగొట్టి ఉద్రిక్తతలకు కారణమయ్యారని ఆమె అన్నారు. ఈ హింసాకాండ వెనుక ఉన్న కుట్రదారులను త్వరలోనే ప్రజలముందుకు తీసుకువస్తానని అన్నారు. హింసలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించారు. మే నెల మొదటి వారంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తానని వెల్లడించారు. అల్లర్లలో బాధితుల ఇళ్లు ధ్వంసమయ్యాయని, వాటిని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల రాష్ట్రంలో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. ఘర్షణల్లో ముగ్గురు మృతిచెందగా.. ఈ కేసులో ఇప్పటి వరకు 280 మందిని అరెస్టు చేశారు. అల్లర్లలో ఇళ్లు ధ్వంసం కావడంతో వందలమంది నిరాశ్రయులుగా మారారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని.. వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# పార్లమెంటే సుప్రీం

**- ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్**



న్యూఢిల్లీ: రాష్ట్రపతిని సుప్రీం కోర్టు ఆదేశించలేదని ఉప రాష్ట్ర పతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి స్పష్టం చేశారు. బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి నిర్దిష్ట గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతి రేకిస్తూ ధన్‌ఖడ్ బహిరంగంగానే తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వాటిపై తీవ్ర విమర్శలు వస్తున్న సమయంలో ఆయన మరోసారి తన వైఖరిని సమర్థించుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఢిల్లీ యూనిర్శిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఘన్‌ఖడ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ధన్‌ఖడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్త మమైనది ఉందని రాజ్యంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటే సుప్రీం అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని గడువు నిర్ణయిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీనిపై ధన్వడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు. కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారు

***- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్***



జైపూర్: భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై ఎడాపెడా ప్రతీకార టారి ఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశా రు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న ఆయన వాణ ిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో సోమవారం చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. మంగళవారం రాజస్థాన్‌లోని జైపూర్ నగరానికి వచ్చిన ఆయన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయన్నారు. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగుగా తాను భావిస్తున్నానన్నారు. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందన్నారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చాం. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదు. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములు. అమెరికాతో పాటు భారత్ అభివృద్ధి చెందాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు.

**కీలక ముందడుగు**

భారత్- అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో కీలక ముందడుగు పడింది. వాణిజ్య చర్చల కోసం రోడ్ మ్యాప్‌ను వివరించే సూచనలు, నిబంధనలపై ఇరు దేశాలు ఓ అంగీకారానికి వచ్చాయని యూఎస్ వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ పేర్కొన్నారు. యూఎస్ వాణిజ్య ప్రతినిధుల కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా- భారత్ వాణిజ్య సంబంధాలలో ఇప్పటివరకు పలు లోపాలు ఉన్నాయని గ్రీర్ పేర్కొన్నారు. అమెరికన్ వస్తువులకు కొత్త మార్కెట్లను తెరవడం, అక్కడి కార్మికులకు హాని కలిగించే అన్యాయమైన పద్ధతుల ను తొలగించడం వంటి విషయాలపై ప్రస్తుతం భారత్‌తో చర్చిస్తున్నామన్నారు. అమెరికా ఉపాధ్య క్షుడు జేడీ వాన్స్.. ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. ఇలా ఉంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ మాత్రం విభిన్నంగా అలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరా జ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకా రం తెలిపారు. రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య సమతుల్యాన్ని కొనసాగిం చేందుకు అమెరికా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి పెంచుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీనిపై కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. తాజా పరిణామాలతో త్వరలోనే ఒప్పందం ఖరారుపై ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# 26న పోప్ అంత్యక్రియలు



**- వెల్లడించిన వాటికన్ వర్గాలు**
**- భౌతికకాయం చిత్రాలు విడుదల**
**- పోప్ అస్తమయంపై స్పందించని చైనా**
**- అంతిమ సంస్కారాలకు వెళ్తున్న ట్రంప్**

పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు ఇటలీ కాలమానం ప్రకారం శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వాటికన్ సిటీ ప్రకటించింది. వాస్తవానికి ఈ ప్రక్రియ ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై నేడు కీలక కార్డినల్ల సమావేశం జరిగింది. ఇటలీ కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఇది మొదలైంది. రోమ్‌లో అందుబాటులో ఉన్న కార్డినళ్లు మొత్తాన్ని సమావేశానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో పోప్ ఫ్రాన్సిస్ భౌతిక కాయాన్ని బుధవారం సెయింట్ పీటర్స్ బసిలికాకు తరలించి ప్రజల సందర్శనార్థం ఉంచాలని నిర్ణయించారు. ప్రస్తుతం 9 రోజులపాటు సంతాపదినాలు పాటిస్తున్నారు. వీటిని నవెండియలెస్ అంటారు. సాధారణంగా పోప్ అంత్యక్రియలు, ఖననం ప్రక్రియ మృతి చెందిన నాటినుంచి నాలుగునుంచి ఆరో రోజు మధ్యలో పూర్తి చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే శనివారం అంత్యక్రియల రోజుగా నిర్ణయించారు. పోప్ భౌతికకాయం ఫొటోలను కూడా తొలిసారి వాటికన్ విడుదల చేసింది.

**ఇప్పటివరకు పోప్ మరణంపై స్పందించని చైనా..**

కేథలిక్‌ల పవిత్ర గురువు అయిన పోప్ ఫ్రాన్సిస్ మరణంపై ప్రపంచ దేశాలు, అధినేతలు స్పందిస్తుండగా.. మరోవైపు బీజింగ్‌నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. వాటికన్- చైనా కొన్నేళ్లుగా సరైన సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు. చైనాలో బిషప్‌ను ఎవరు నియమించాలనే అంశంపై వివాదంతో 1951లో బీజింగ్ దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకొంది. తమ దేశంలోని కేథలిక్ చర్చిల్లో బిషప్‌ల నియామకాలు పూర్తిగా తమ కనుసన్నల్లో చేయాలని పట్టుబడుతోంది. 2018లో బిషప్‌ల నియామకంలో ప్రభుత్వం పాత్ర విషయమై ఓ ఒప్పందం జరిగింది. దీనిని గత నవంబర్‌లో పొడిగించారు. ఇక నేషనల్ సెక్యూరిటీ చట్టాన్ని 2022లో హాంకాంగ్‌పై రుద్దిన వేళ.. కార్డినల్ జోసఫ్ జెన్ అరెస్టు మరోసారి వివాదానికి కారణమైంది.

**అంతిమ సంస్కారాలకు ట్రంప్**

పోప్ ఫ్రాన్సిస్ అంతిమ సంస్కారాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియాలో వెల్లడించారు. అమెరికా ప్రథమ మహిళ మెలానియా కూడా అక్కడికి వెళ్లనున్నారు. శ్వేతసౌధంలో సంప్రదాయ ఈస్టర్ ఎగ్ రోల్ వేడుక ముగియగానే.. పోప్ మృతి వార్తను అధ్యక్షుడికి చేరవేశారు.

**భారతీయులు కూడా ఓటింగ్..**

పోప్ ఫ్రాన్సిస్ తర్వాత ఆ స్థానంలోకి వచ్చే కొత్త వారిని ఎన్నుకోవడంలో భారత్ కూడా కీలక పాత్ర పోషించనుంది. దాదాపు 135మంది కార్డినళ్లు కలిసి నూతన పోప్‌ను ఎన్నుకోనున్నారు. వీరిలో భారతీయులు కూడా ఉన్నారు. తొలుత ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్డినళ్లు పోప్ అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఆ తర్వాత సిస్టీన్ చాపెల్లో పాపల్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలో భారత్ తరపున కార్డినళ్లు ఫిలిప్ నెరి ఫెర్రావ్, క్లీమిస్ బసెలియోస్, ఆంథోనీ పూల, జార్జ్ జాకబ్ కూవకాడ్ పాల్గొనున్నారు.

## ట్రంప్ సర్కారు చర్యపై హార్వార్డ్ దావా

**- అధికారానికి మించిన నిర్ణయాలను ఉపేక్షించం**
**- చట్టవిరుద్ధమైన డిమాండ్లకు తలూపలేం: గార్బర్**

పరిపాలనా యంత్రాంగంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం కోర్టులో దావా వేసింది. హార్వర్డ్ వర్శిటీకి 2.2 బిలియన్ డాలర్ల నిధులపై ట్రంప్ యంత్రాంగం ఇప్పటికే కోత విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో బిలియన్ డాలర్ల నిధుల కోతకు అమెరికా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో హార్వర్డ్ ఈ దావా వేసింది. హార్వర్డుకు నిధులు నిలిపివేయడం ద్వారా విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తున్నారని కేసు దాఖలు చేసింది. ట్రంప్ యంత్రాంగం లక్ష్యంగా చేసుకున్న ఇతర విద్యాసంస్థల పేర్లను కూడా ఫిర్యాదులో పేర్కొంది. విశ్వవిద్యాలయానికి నిలిపివేసిన 2.2 బిలియన్ డాలర్లకు పైగా గ్రాంట్ నిధులను సమాఖ్య ప్రభుత్వం నిలిపివేయాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరింది. గత వారం హార్వర్డ్ తన చట్టవిరుద్ధమైన డిమాండ్లను పాటించడానికి నిరాకరించడంతో సమాఖ్య ప్రభుత్వం విశ్వవిద్యాలయంపై ఇటువంటి చర్యలు తీసుకుంటోందని హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ గార్బర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వారికి ఉన్న అధికారానికి మించినవి అయినందువల్ల తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అన్నారు.

విదేశీ విద్యార్థుల అక్రమ, హింసాత్మక కార్యకలాపాల రికార్డులను సమర్పిస్తేనే కొత్తగా విదేశీయులను చేర్చుకునేందుకు అనుమతిస్తామని వైట్ హౌస్ గతవారం హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి స్పష్టం చేసింది. రికార్డులను సమర్పించకపోతే వర్సిటీకున్న ప్రవేశాల అర్హతను రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈ పరిణామాలపై హార్వర్డ్ స్పందిస్తూ.. ప్రభుత్వ డిమాండ్లకు ఏమాత్రం తలొగ్గేది లేదని.. తమ స్వాతంత్ర్యం, రాజ్యాంగ హక్కుల విషయంలో రాజీ పడలేమని పేర్కొంది. తాము చట్ట ప్రకారమే నడుచుకుంటామని.. ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటికి అనుగుణంగానే వ్యవహరించాలని కోరింది. ఈనేపథ్యంలోనే విశ్వవిద్యాలయానికి ఇచ్చే నిధులపై తాజాగా మరో బిలియన్ డాలర్ల కోతకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## హెగ్సెత్ పనితీరును

**- హూతీలనే అడగండి: ట్రంప్**
**- పీట్‌పై విమర్శలు పెంటగాన్ అసంతృప్త సిబ్బంది పనేనని వ్యాఖ్య**

యెమెన్‌పై దాడికి ముందే ఆ యుద్ధానికి సంబంధించిన రహస్యాలను అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ తన కుటుంబసభ్యులతో పంచుకున్నట్టు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. హెగ్సెత్‌పై వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. హెగ్సెత్ అద్భుతంగా పని చేస్తున్నారని, కావాలంటే ఆ విషయం హూతీలనే అడిగి నిర్ధారించుకోవాలని మీడియాకు సూచించారు. అసంతృప్త ఉద్యోగులు హెగ్సెత్‌ను లక్ష్యంగా చేసుకొని.. ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్‌లో ఉన్న చెడు స్వభావంగల కొందరు వ్యక్తులను విధులనుంచి తొలగించడానికి హెగ్సెత్ చర్యలు తీసుకుంటుండటంతో అలాంటివారు అతడిపై ఇటువంటి వదంతులు సృష్టిస్తున్నారని ట్రంప్ అన్నారు. అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ కూడా హెగ్సెత్‌కు మద్దతుగా నిలిచింది. ఈ ఆరోపణలపై హెగ్సెత్ స్పందిస్తూ.. పెంటగాన్ మాజీ ఉద్యోగులు తనపై తప్పుడు ఆరోపణలు సృష్టించి, తనను పదవినుంచి తొలగించేలా చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. రక్షణశాఖకు సంబంధించిన విషయాలు లీక్ చేస్తున్న పలువురు ఉద్యోగులను తొలగించిన వెంటనే ఇటువంటి కథనాలు రావడంతో ఆశ్చర్యపోయానన్నారు. ఇటువంటి వారినుంచి రుజువులు లేని సమాచారం తీసుకొని ప్రచురించడం మీడియా సంస్థలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది మార్చి 15న యెమెన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దాడులను ప్రకటించారు. అయితే, అంతకంటే ముందే సిగ్నల్లోని గ్రూప్‌ఛాట్ ద్వారా ఈ యుద్ధ ప్రణాళిక బయటికి వచ్చింది. ఇతర దేశాల ఉన్నతాధికారులతో జరిగే రహస్య సమావేశాలకు హెగ్సెత్ తన సతీమణిని తీసుకువెళు న్నారని.. దీనివల్ల సున్నితమైన సమాచారం బయటకు వెళ్లే ప్రమాదం ఉందని పలు ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో రక్షణ మంత్రి హెగ్సెత్ కూడా రెండో సిగ్నల్ చాట్‌ను ఉపయోగించి ఈ విషయాన్ని తమ కుటుంబసభ్యులకు చెప్పినట్లు తాజా కథనం వెల్లడించింది. తన భార్య జెన్నిఫర్, సోదరుడు ఫిల్ హెగ్సెత్‌తో ఈ యుద్ధ ప్రణాళిక వివరాలను పంచుకున్నట్లు పేర్కొంది. హెగ్సెత్ భార్య.. ఫాక్స్ న్యూస్ మాజీ ప్రొడ్యూసర్. ఇక సోదరుడు హోంల్యాండ్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అడ్వైజర్‌గా పని చేస్తున్నారు.



## మారుతున్న కెనడా ముఖచిత్రం

**- ఎన్నికలకు ముందు బలపడుతోన్న లిబరల్స్**
**- ట్రూడో నిష్క్రమణతో కొత్త ఉత్సాహం**
**- మార్క్ కార్నీ సారథ్యంలో బలపడిన పార్టీ**

దశాబ్దకాలంపాటు కెనడాకు ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీనుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రధాని పదవితోపాటు, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో నూతన ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నియమితులయ్యారు. అయితే ట్రూడో నిష్క్రమణ తర్వాత లిబరల్ పార్టీ తిరిగి పుంజుకున్నట్టు పలు ఒపీనియన్ పోల్స్ వెల్లడిస్తున్నాయి. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో మార్క్ కార్నీ తనదైన మార్క్‌ను చూపిస్తున్నారని రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. ట్రూడోనుంచి మార్క్ కార్నీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పార్టీకి ప్రజాబలం క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 28న కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. నెల రోజుల క్రితం ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ కంటే చాలా వెనకబడిపోయిన లిబరల్స్ ఎన్నికలకు ముందు తిరిగి పుంజుకోవడంతో.. ఆ పార్టీ మరోసారి అధికారం చేపట్టే అవకాశం ఉన్నట్లు పోల్స్ పేర్కొంటున్నాయి. తాజాగా విడుదలైన నానోస్ పోల్స్ లిబరల్స్‌కు 43.7 శాతం ప్రజా మద్దతు లభించగా.. కన్జర్వేటివ్స్‌కు 36.3 శాతం మద్దతున్నట్లు వెల్లడించాయి. ఓటింగ్ రోజు వరకు ఈ మద్దతు ఇలాగేఉంటే 343 మంది సభ్యులున్న కెనడియన్ పార్లమెంట్లో లిబరల్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనా వేశాయి. కార్నీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి కెనడా అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులోభాగంగా తమ దేశంపై అమెరికా అధ్యక్షుడు విధించిన టారిఫ్‌లను ధీటుగా ఎదుర్కోవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. అమెరికాపై కెనడా ఆధారపడటాన్ని తగ్గించుకొని, తన ఆర్థికవ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించుకోవాల్సిన అవసరం గురించి ప్రజలకు పిలుపునిచ్చారు. కెనడాను తమలో కలుపుకుంటామని అగ్రరాజ్యం చేస్తున్న బెదిరింపులను ఎదుర్కోవాలంటే దేశంలో బలమైన పార్టీ అధికారంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

కెనడా పార్లమెంటులోని 338 స్థానాలకు ఏప్రిల్ 28న ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రధాని కార్నీ కెనడా రాజధాని ఒట్టావా నుంచి బరిలోకి దిగుతున్నారు. అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై మార్చి 4నుంచి అమెరికా 25 శాతం సుంకాలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా యూఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రంప్ ఆ దేశానికి హెచ్చరికలు చేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు కీలకంగా మారాయి.

# 5వేల డాలర్ల ‘బేబీ బోనస్’

***జనాభా వృద్ధిపై అమెరికా దృష్టి - చర్చల దశలోనేవున్న ప్రతిపాదనలు***



దేశంలో జననాల రేటు తగ్గుదలపై అమెరికా ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఈక్రమంలో ఎక్కువమంది పిల్లలను కనేలా ప్రోత్సహించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా జన్మనిచ్చిన మహిళకు 5వేల డాలర్ల ‘బేబీ బోనస్’వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నట్టు అమెరికన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. క్షీణిస్తున్న జననాల రేటును అధిగమించేందుకు అవసరమైన ప్రణాళికలకు సంబంధించి వైట్‌హౌస్‌లో ఇటీవల అంతర్గతంగా కీలక సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. సంతాన సాఫల్యంపై మహిళలకు అవగాహన, బిడ్డల్నికనే కుటుంబాలకు ప్రోత్సాహకాలు చర్చకు వచ్చాయి. ఇందులో భాగంగా బిడ్డకు జన్మనిచ్చే ప్రతి అమెరికన్ మాతృమూర్తికి ‘బేబీ బోనస్’ కింద 5వేల డాలర్లు, పన్ను మినహాయింపులవంటి అంశాలు ప్రతిపాదించినట్లు తెలిసింది. వివాహం చేసుకున్న లేదా పిల్లలున్న వారికి ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్‌లో 30శాతం స్లాట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ.. వీటిపై కొంత వివాదం నడుస్తున్నట్లు సమాచారం.

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌వంటి నేతలు పాల్గొన్న సమావేశంలో జనాభా పెరుగుదలపై ప్రణాళికకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోనప్పటికీ.. దీనిపై అనేకమంది ఆసక్తి కనబరిచినట్లు తెలుస్తోంది. దేశంలో క్షీణిస్తున్న సంతానోత్పత్తిపై పలు సందర్భాల్లో ప్రస్తావించిన వాన్స్ నాగరికత సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా అధిక సంతానానికి మద్దతు తెలుపుతున్న సంగతి తెలిసిందే.

**క్షీణిస్తోన్న జననాల రేటు..**

అమెరికాలో 1990ల నుంచి జననాల రేటు క్రమంగా క్షీణిస్తోంది. సీడీసీ నివేదిక ప్రకారం.. 2023లో సంతానోత్పత్తి రేటు 1.62గా ఉంది. ఇది రీప్లేస్‌మెంట్ రేటుకంటే చాలా తక్కువ. పెరుగుతున్న జీవన వ్యయం, శ్రామికరంగంలో మహిళలు భాగస్వామ్యం పెరగడం, సామాజిక విలువల్లో మార్పుల వంటివి తగ్గుదలకు కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు.

# లక్నోపై ఢిల్లీ ఘన విజయం



ఐపీఎల్ 2025లో 40వ మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో ఢిల్లీ అద్భుతంగా రాణించి లక్నోను ఓడించింది. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఐడెన్ మార్క్రమ్ అద్భుతమైన అర్ధ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. కానీ ఐడెన్ మార్క్రమ్ ఇన్నింగ్స్ వృథా అయింది. అభిషేక్ పోరెల్, కేఎల్ రాహుల్‌ల అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఢిల్లీ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**159 పరుగులు చేసి లక్నో సూపర్ జెయింట్స్**

లక్నోకు మంచి ఆరంభం లభించినప్పటికీ ఆ జట్టు పెద్దగా స్కోరు చేయలేకపోయింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఐడెన్ మార్క్రమ్ 33 బంతుల్లో 52 పరుగులు చేయగా, మిచెల్ మార్ష్ కూడా 36 బంతుల్లో 45 పరుగులు చేశాడు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 87 పరుగుల పార్ట్‌నర్‌షిప్ నెలకొల్పారు. ఇది కాకుండా లక్నో నుంచి ఏ బ్యాటర్ కూడా భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ ఒక తప్పు చేశాడు. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ అబ్దుల్ సమద్, డేవిడ్ మిల్లర్‌లను తన కంటే ముందు బ్యాటింగ్ చేయడానికి పంపాడు. కానీ ఆ ఇద్దరు ఆటగాళ్లు ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. మిల్లర్ 15 బంతుల్లో 14 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మిల్లర్ ఇబ్బంది పడుతున్నట్లు కనిపించాడు. మిల్లర్ స్థానంలో రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే, బహుశా జట్టు స్కోరు 159 కాకుండా వేరేలా ఉండేది. ఢిల్లీ బౌలర్లలో ముకేష్ కుమార్ అద్భుతంగా రాణించాడు. ముకేష్ కుమార్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 33 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. మిచెల్ స్టార్క్ ఒక కీలక వికెట్‌ను పడగొట్టాడు. నికోలస్ పూరన్‌ను బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు. దుష్మంత చమీర కూడా ఒక వికెట్ పడగొట్టాడు.



**17.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించిన ఢిల్లీ**

ఢిల్లీ జట్టు కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయాన్ని సాధించింది. ఢిల్లీ ఓపెనర్ అభిషేక్ పోరెల్ 36 బంతుల్లో 51 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా, కరుణ్ నాయర్ 15 పరుగుల ఇన్నింగ్స్ ఆడి ఔటయ్యాడు. మూడో స్థానంలో కేఎల్ రాహుల్ బాధ్యతలు స్వీకరించాడు. కేఎల్ రాహుల్ అర్ధ సెంచరీ సాధించి, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 5000 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్ గా నిలిచాడు. రాహుల్ 40 బంతుల్లో 50 పరుగులు పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్‌తో పాటు, అక్షర్ పటేల్ కూడా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ఢిల్లీ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అక్షర్ 20 బంతుల్లో 34 పరుగులు చేయగా, రాహుల్ 42 బంతుల్లో 57 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. లక్నో బౌలర్లలో ఐడెన్ మార్క్రమ్ మాత్రమే 2 వికెట్లు తీయగలిగాడు.

# 'సీఎస్కే ఆటగాళ్లలో గెలవాలనే కసి లేదు'

ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ఘోరంగా విఫలమవుతోంది. ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన చెన్నై.. ఆరు మ్యాచ్‌లో పరాజయంపాలై రెండింట మాత్రమే గెలిచింది. ప్రస్తుతం సీఎస్కే పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. దీంతో చెన్నై ఆటతీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జట్టు ఎంపిక సరిగా లేదని, అందుకే చెన్నై ఈ పరిస్థితిని ఎదుర్కొంటోందని క్రికెట్ విశ్లేషకుల మాట. సీఎస్కే మాజీ ఆటగాడు సురేశ్ రైనా కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. సాయి సుదర్శన్, సాయి కిషోర్ వంటి ప్రతిభావంతులైన లోకల్ ఆటగాళ్లను మెగా వేలంలో తీసుకోలేదన్నాడు. ప్రస్తుతం ఉన్న చెన్నై జట్టుకు గెలవాలనే తపన లేదని, 2025 సీజన్‌లో ఇదే బలహీనమైన టీమ్ అని విమర్శించాడు.

'ఈ సీజన్‌లో బలహీనమైన జట్టు సీఎస్కేనే. వారిలో గెలవాలనే తపన లేదు. ఎవరినీ అగౌరవపరచడానికి ఇలా మాట్లాడటం లేదు. కానీ, సీఎస్కే అంటేనే ఒక బ్రాండ్. అది ఇప్పుడు లేదు. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో స్థానిక ఆటగాళ్లు ఎలా ఆడారో చూడండి. ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న సాయి సుదర్శన్ అదరగొడుతున్నాడు. సాయి కిశోర్, షారుక్ ఖాన్లు కూడా గుజరాత్‌కు ఆడుతున్నారు. మీరు (సీఎస్కే) స్థానిక ఆటగాళ్లను తీసుకురావాలి. మేము టైటిళ్లు గెలిచినప్పుడు సీఎస్కేలో తమిళనాడు ప్లేయర్స్ మురళీ విజయ్, లక్ష్మీపతి బాలాజీ, బద్రీనాథ్, అశ్విన్ ఉన్నారు' అని రైనా పేర్కొన్నాడు.



**పతనానికి ప్రధాన కారణం అదే**

పవర్‌ప్లేలో దూకుడుగా ఆడకపోవడమే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు పతనానికి ప్రధాన కారణమని రైనా విమర్శించాడు. పవర్ ప్లేలో డాట్ బాల్స్ ఆడకూడదని, స్ట్రైకోటేషన్ మ్యాచ్‌లను గెలిపిస్తుందన్నాడు. 'మేం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడినప్పుడు డాట్ బాల్స్ ఆడేవాళ్లం కాదు. స్ట్రైక్రొటేషన్ అనేది చాలా ముఖ్యం. మేం మొదటి ఆరు ఓవర్లలో దూకుడుగా ప్రదర్శిస్తే.. డెత్ ఓవర్లలో ధోనీ, ఎల్బీ మోర్కెల్ ఫినిషింగ్ టచ్ ఇచ్చేవారు. ఇలా చేయడం వల్లే చెన్నై విజయవంతమైన జట్టుగా నిలిచింది' అని సురేశ్ రైనా వివరించాడు.

# సన్‌రైజర్స్‌తో తలపడే ముంబై తుది జట్టు ఇదే..!

తమ చివరి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించిన తర్వాత ముంబై ఇండియన్స్ ఉత్సాహంగా ఉంది. ముంబై ఇండియన్స్ తమ రాబోయే మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడనుంది. బుధవారం(ఏప్రిల్ 23) రోజున ఈ మ్యాచ్ జరగనుంది. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో ముంబై ఇండియన్స్ 4 గెలిచి మరో 4 ఓడింది. ముంబై 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ముంబై తమ 9వ మ్యాచ్ లో విజయం సాధించాలని చూస్తోంది. ప్లే ఆఫ్స్ అవకాశాన్ని చేజిక్కించుకోవాలని కోరుకుంటోంది. అయితే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు జరిగే మ్యాచ్ లో ప్లేయింగ్ ఎలెవన్‌లో ఈ స్టార్ ఆటగాళ్లు ఉండనున్నారు.



**ఓపెనర్లు వీరే..**

రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ ఓపెనర్లుగా ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు. గత మ్యాచ్ లో ముంబై తరఫున ఈ ఇద్దరు బ్యాటర్లు బాగా రాణించారు. మరోవైపు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ లు అర్ధ సెంచరీలు బాదారు. రోహిత్ శర్మ 45 బంతుల్లో 76 పరుగులు చేయగా.. ర్యాన్ రికెల్టన్ 19 బంతుల్లో 24 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే ఓపెనర్లుగా మళ్లీ ఈ ఇద్దరే బ్యాటింగ్ కు వచ్చే అవకాశాలున్నాయి.

**మిడిల్ ఆర్డర్ పరిస్థితి ఇలా..**

సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో రానున్నాడు. సీఎస్కేతో జరిగిన చివరి మ్యాచ్ లో సూర్యకుమార్ అదే స్థానంలో బ్యాటింగ్ చేయడం ద్వారా సంచలనం సృష్టించాడు. సూర్య కుమార్ యాదవ్ 30 బంతుల్లో 68 పరుగులు చేసి సీఎస్కే వెన్ను విరిచాడు. తిలక్ వర్మ నాలుగో స్థానంలో బాధ్యతలు స్వీకరించవచ్చు. లోయర్ మిడిల్ ఆర్డర్‌లో విల్ జాక్స్, హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్ ముంబై బ్యాటింగ్‌ను బలోపేతం చేయనున్నారు.

**బౌలింగ్ విభాగం ఇలా..**

మిచెల్ సాంట్నర్ స్పిన్ బౌలింగ్ విభాగాన్ని నడపించనున్నాడు. మిచెల్ సాంట్నర్ ఇప్పటివరకు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. గత మ్యాచ్‌లో మిచెల్ సాంట్నర్ పొదుపుగా బౌలింగ్ చేశాడు. సాంట్నర్ 3 ఓవర్లలో 14 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, అశ్విని కుమార్ లను చూడవచ్చు.

**ముంబై జట్టు ప్లేయింగ్ 11(అంచనా).**

ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), విల్ జాక్స్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా, అశ్విని కుమార్, రోహిత్ శర్మ(ఇంపాక్ట్ ప్లేయర్).



## నా పనంతా నైట్స్‌లోనే..

క్రియేటర్స్ ఒక్కొక్కరూ ఒక్కో స్టయిల్ ను ఎంచుకుంటారు. తాళ్ సినిమానుంచీ తన డే నైట్‌లో స్టార్టవుతందని అంటున్నాడు ఏఆర్ రెహమాన్. రాత్రి సమయాల్లోనే పాటలు కంపోజ్ చేస్తాననీ చెప్తున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన గురించి కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "నేను పగలు ప్రయాణాలు చేయడానికి కూడా ఇష్టపడను. రాత్రి సమయాల్లోనే జర్నీ చేస్తాను. ట్రాఫిక్‌లేని టైమ్‌లోనే దర్గాకు వెళ్తాను. ఇంటికి వచ్చి నిద్ర పోతాను. 'తాల్' సినిమా సమయంనుంచీ ఇదే నా జీవన శైలి. కొన్నిసార్లు తెల్లవారుజామున 2.30కు నిద్రలేచి వర్క్ చేసుకొని ఉదయం 7 గంటలకు నిద్ర పోతాను. ఎక్కువగా రాత్రి 9నుంచి ఉదయం 6 వరకు రికార్డింగ్ పనులు చేస్తాను. 'తాల్' సినిమా పాటలు కంపోజ్ చేయడం కోసం 70 రాత్రులు కష్టపడ్డాం" అని తెలిపారు. ఇప్పటికీ రోజులో 30 నిమిషాలు నేర్చుకోవడం కోసం కేటాయిస్తానని చెప్పారు. 90వ దశకం చివరిలో బాలీవుడ్ ప్రేక్షకులను విశేషంగా అలరించిన చిత్రం 'తాల్. ముఖ్యంగా ఏఆర్ రెహమాన్ పాటలు అప్పటి యూత్‌ని ఉర్రూతలూగించాయి. అనిల్ కపూర్, అక్షయ్ ఖన్నా, ఐశ్వర్య రాయ్ కీలక పాత్రల్లో రూపొందిన ఈ చిత్రానికి సుభాష్ ఘాయ్ దర్శకత్వం వహించాంరు.

బ్లో అప్



దివి విద్యా

# ఏఐ సినిమాలకీ ఆస్కార్!

సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్టు తెలిపింది. ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్టు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్టు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టామంది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది. చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలనూ పరిగణనలోకి తీసుకోనున్నట్టు



వెల్లడించింది.

అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాలకంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటుందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్ ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీపడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది. ఇక అకాడమీ 'స్టంట్ డిజైన్' జాబితాలోనూ అవార్డులు ఇవ్వనున్నట్టు ఇటీవల అధికారికంగా వెల్లడించిన విషయం తెలిసిందే. 2027 నుంచి విడుదల కానున్న చిత్రాలను ఈ జాబితాలో ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు.

## జూన్ 14న గద్దర్ ఫిల్మ్ అవార్డులు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలనూ ప్రోత్సహిస్తామన్నారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తాం" అని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్





కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్ఐసీసీ వేదిగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న పురస్కారాల ఎంపిక కోసం 15మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. జ్యూరీ కమిటీకి చైర్మన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు ఇటీవల వెల్లడించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ప్రస్తుతం జ్యూరీ సభ్యులు పరిశీలిస్తున్నారు.

## మహాభారతం.. నా కల!

'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ ఇప్పటికి చాలాసార్లు చెప్పారు. తనకున్న పెద్ద ఆశయాల్లో అదీ ఒకటని ఆయన చెప్తూనే ఉంటారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మళ్లీ ప్రస్తావించారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలను కుంటున్నట్లు చెప్పుకొచ్చారు. 'మహా భారతాన్ని నేటి తరానికి అందించాలనేది నా కల. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించాలనుకుంటున్నాను. దీని రైటింగుకు కొన్నేళ్లు పట్టొచ్చు. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌గా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేను" అన్నారు. గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. "దీని విషయంలో బాధ్యతతోపాటు భయం కూడా ఉంది. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో




దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటున్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నా" అని అన్నారు. ఈప్రాజెక్ట్ రూ.వెయ్యి కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

ఇప్పటికే బాలీవుడ్‌లో భారీస్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## మహేశ్‌కు ఈడీ నోటీసులు

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబుకి ఈడీ నోటీసులు జారీ చేయడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు బ్రాండ్ ప్రమోషన్స్ చేయడంతో మహేష్ బాబుకి ఈడీ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్స్ సంస్థలు వినియోగదారులను మోసం చేసినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. సదరు సంస్థలకు సంబంధించిన యాడ్స్ కోసం మహేష్ రూ.5.9 కోట్లు తీసుకున్నాడని.. అందులో రూ.3.4 కోట్లు చెక్ రూపంలో, మిగతాది నగదు రూపంలో అందుకున్నాడని



తెలుస్తోంది. ఈ లావాదేవీల వ్యవహారంలో ఈడీ ఆయనకు నోటీసులు జారీ చేసింది. దీంతో ఈనెల 27న మహేష్‌బాబు విచారణకు హాజరుకావాలని ఈడీ పేర్కొంది.